విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫొన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 100 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 11 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



2లో

## ఖమ్మంలో స్కూల్ బస్సు దగ్ధం

కోదాడకు చెందిన తేజ టాలెంట్ స్కూల్ బస్సుగా గుర్తింపు



2లో

## స్కూల్స్‌కు సెలవులు పొడిగింపు పై విద్యాశాఖ క్లారిటీ




2లో

## 18 మంది ఏఎస్పీలకు ఎస్పీలుగా పదోన్నతి

పదోన్నతి పొందిన అధికారులకు డీజీపీ అభినందనలు

# పాఠశాలలకు చేరని పాఠ్యపుస్తకాలు



### గుట్టలుగా పడివున్న పాఠ్య పుస్తకాలు

ముద్రణ పూర్తయినా ఇంకా జిల్లా కేంద్రాల్లోనే..

పుస్తకాలు అందించకపోతే పిల్లలకు పాఠాలు చెప్పేదెలా..?

స్కూళ్లు తెరిచేలోగా పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు చేరుస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటన కార్యాచరణకు ఆమడ దూరంలో ఉంది. మరో రెండురోజుల్లో స్కూళ్లు తెరుచుకోనున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఒక్క పుస్తకం కూడా పాఠశాళలకు చేరలేదు. ముద్రణ పూర్తయిన పుస్తకాలు తెలంగాణలో కొన్ని జిల్లాల్లో ఎక్కడికక్కడే ఉండిపోయాయి. వాటిని విద్యార్థులకు అందించే బాధ్యత హెచ్ఎంలదే అని విద్యాశాఖ చెబుతుండగా తమకేం సంబంధం లేదని హెచ్ఎంలు స్పష్టం చేస్తుండటంతో పుస్తకాలు జిల్లా కేంద్రాల్లోనే మగ్గుతున్నాయి. పుస్తకాలను గుట్టలుగా పడేయడంతో కొన్నిచోట్ల ఎలుకలు కొడుతున్నాయి. సరైన సదుపాయం లేని స్కూళ్లలో వర్షం వస్తే తడిసిపోయే ప్రమాదముందని అంటున్నారు. ఈ నెల 12న స్కూళ్లు తెరుచుకోనుండగా ఇప్పుడు హడావుడి చేసినా నెలాఖరుకు కూడా వాటిని పంపడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

- తీన్మార్ న్యూస్, హైదరాబాద్

వివరాలు 2లో..

### కేసీఆర్‌పై అభిమానాన్ని

## వినూత్నంగా చాటుకున్న మంత్రి సత్యవతి రాథోడ్

కేసీఆర్ పేరును పచ్చబొట్టుగా వేయించుకున్న మంత్రి



2లో

### ప్రధానిని ఒప్పించి తెలంగాణలో

## టెక్స్‌టైల్స్ పార్క్ తీసుకోచ్చా

2లో..

ఏర్పాటుకు సహకరించని రాష్ట్ర ప్రభుత్వం

కేంద్ర బడ్జెట్‌లో ఆరు శాతం రైతుల కోసం ఖర్చు చేస్తున్నాం



### తెలంగాణలో

## భానుడి భగభగలు

రాష్ట్ర వ్యాప్తంగా నమోదవుతున్న తీవ్ర ఉష్ణోగ్రతలు

సాధారణం కన్నా 4 నుండి 6.5 డిగ్రీలు అధికం



2లో..



2లో

## నేడే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

పరీక్ష నిర్వహణలో భాగస్వాములయ్యే సిబ్బందిపై నిఘా

షూతో వస్తే అనుమతిలేదు

ఏర్పాట్లు పూర్తి.. కట్టుదిట్టమైన భద్రత

నిబంధనలు అతిక్రమిస్తే ఎఫ్ఐఆర్ బుక్

జిల్లాకొకటి చొప్పున 33 హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు

# పాఠశాలలకు చేరని పాఠ్యపుస్తకాలు

**గుట్టలుగా పడివున్న పాఠ్య పుస్తకాలు**

**ముద్రణ పూర్తయినా ఇంకా జిల్లా కేంద్రాల్లోనే..**

**లిపుస్తకాలు అందించకపోతే పిల్లలకు పాఠాలు చెప్పేదెలా..?**

**100 శాతం పూర్తికాని ముద్రణ**

**జూన్ 15 నుంచి పాఠాలు ప్రారంభించాలి**

**పుస్తకాలు అందించకపోతే పిల్లలకు పాఠాలు చెప్పేదెలా..?**



**హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 15 నుంచి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు ప్రారంభించాలి. రాష్ట్రవ్యాప్తంగా 28,77,675 మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్ళలో ఉన్నారు. వీరికి ఉచితంగా పుస్తకాలు అందించాల్సి ఉంది. సబ్జెక్టులు, లాంగ్వేజీలు కలిపి 1,63,78,607 పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంటుంది. గత ఏడాది ముద్రించినవి పోను, ఇంకా 1,57,48,270 పుస్తకాలు అందించాలి. ఇందులో ఇప్పటివరకు 1,35,85,185 పుస్తకాలు ముద్రించారు. వీటిని జిల్లా కేంద్రాలకూ చేరవేశారు. ఇంకా 14 శాతం పుస్తకాల ముద్రణ పూర్తి కావలసి ఉండటంతో.. ఇప్పుడున్నవి పంపిణీ చేసినా, కొన్ని స్కూళ్ళకు పుస్తకాల కొరత ఏర్పడనుంది.

### రవాణా టెండర్లు ఏమయ్యాయి..

ముద్రణ అనంతరం జిల్లా కేంద్రాలకు చేరిన పుస్తకాలను హెచ్ఎంలు తమ పాఠశాలలకు తీసుకువెళతారు. ఇందుకయ్యే ఖర్చంతా ముందుగా హెచ్ఎంలే భరించి ఆ తర్వాత విద్యాశాఖకు బిల్లులు పెట్టి తీసుకుంటారు. అయితే గత రెండేళ్లుగా బిల్లులు రాలేదని హెచ్ఎంలు అంటున్నారు. ఈ కారణంగా వారు పుస్తకాలు తీసుకెళ్లట్లేదు. దీంతో పుస్తకాల రవాణాకు టెండర్లు పిలవాలని పాఠశాల విద్య డైరెక్టర్ ఇటీవల అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులను ఆదేశించారు. టెండర్లు ఆహ్వానించే గడువు కూడా ఈ నెల 15 వరకూ పెట్టారు. అయితే ఇప్పటివరకు ఒకటి, రెండు జిల్లాల్లో తప్ప ఎక్కడా టెండర్లు పిలవలేదు. దీంతో టెండర్లు దాఖలయ్యేదెప్పుడు.. ఖరారు చేసేదెప్పుడు.. టెండర్ దక్కించుకున్న సంస్థ పుస్తకాలు చేరవేసేదెప్పుడు.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బడులు తెరిచాక పుస్తకాలు అందించకపోతే పిల్లలకు పాఠాలు చెప్పేదెలా.. అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### పుస్తకాలు లేకుంటే ఎలా..

పుస్తకాల చేరవేతకు టెండర్లు పిలవమని ఉన్నతాధికారులు చెప్పినా, అది అమలుకు నోచుకోవడం లేదు. జూన్ 12న స్కూళ్ళు తెరిచేలోగా పుస్తకాలు అందకపోతే బోధనకు ఇబ్బంది అవుతుంది. డీఈవోలు తక్షణమే ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు చేయాలి. వంద శాతం పుస్తకాలు ఉంటేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.





## ఖమ్మంలో స్కూల్ బస్సు దగ్ధం

**కోదాడకు చెందిన తేజ టాలెంట్ స్కూల్ బస్సుగా గుర్తింపు**

**ఖమ్మం, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** ఖమ్మం నుండి కోదాడ వెళ్తున్న స్కూల్ బస్సు షార్ట్?సర్క్యూట్ తో నేలకొండపల్లి మండల కేంద్రంలో దగ్ధమైంది. దగ్ధమైన బస్సు కోదాడకు చెందిన తేజ టాలెంట్ స్కూల్ బస్సుగా గుర్తించారు. అయితే ఈ బస్సు ఖమ్మంలోని ముస్తఫానగర్ లో శనివారం జరిగిన ఓ పెళ్లి రిసెప్షన్ కార్యక్రమంకు హాజరై కోదాడకు వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో ముప్పై మంది పెళ్లి బృందం సభ్యులు అందులో ఉన్నారు. బస్సులో మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును పక్కకి ఆపి వెంటనే పెళ్లి బృందం సభ్యులను వేరే బస్సు ఎక్కించి పంపారు. అందరూ దిగిన కొద్ది సేపట్లోనే మంటలు పెరిగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ ఆ సమయంలో అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామ శివారులో ఈ ప్రమాదం జరగటంతో చుట్టూ పక్కల ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాటర్ ట్యాంక్ లతో మంటలను ఆర్పి వేశారు. సమయానికి స్థానికంగా ఫైర్ ఇంజన్ కూడా లేదు.

## స్కూల్స్‌కు సెలవులు పొడిగింపు పై విద్యాశాఖ క్లారిటీ

**హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో స్కూల్స్ ప్రారంభంపై విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. ఈనెల 12 సోమవారం నుంచి స్కూల్స్ రీ ఓపెన్ కానున్నట్టు శనివారం విద్యాశాఖ క్లారిటీ ఇచ్చింది. దీంతో ఈ నెల 12న పాఠశాలలు తెరుచుకోనున్నాయి. దీంతో, విద్యార్థులు పాఠశాలలకు హాజరు కావాలని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. అయితే, తెలంగాణలో ఎండల తీవ్రత తగ్గు ముఖం అయ్యే సూచనలు కనిపించకపోవడంతో అందరూ కూడా పాఠశాలలకు సెలవులు పొడిగిస్తారనే ఉద్యేశ్యంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సోషల్ మీడియాలో పాఠశాలలకు సెలవులు పొడిగిస్తారనే వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇక దీనిపై, స్కూల్స్ రీఓపెన్‌పై స్పందించిన విద్యాశాఖ కకచ్చితమైన ప్రకటన ఇచ్చింది. పాఠశాలలకు%ఎ%పొడిగింపు లేదని అధికారులు సూచించింది. కాగా గత కొద్ది రోజుల క్రితం వచ్చిన వర్షాల వల్ల ఎండ తీవ్రత, వేడి గాలులు ఎం తగ్గు ముఖం అయ్యినట్లుగా కనిపించకపోవడంతో.. ఇదే పరిస్థి మళ్ళీ పాఠశాలలు ప్రారంభమైన తర్వాత పునరావృతం ఐతే పిల్లలు ఎలా తట్టుకుంటారని సందేహిస్తున్నారు.

## 18 మంది ఏఎస్పీలకు ఎస్పీలుగా పదోన్నతి

**పదోన్నతి పొందిన అధికారులకు డీజీపీ అభినందనలు**

**హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖలో పలువురికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. 18 మంది అడిషనల్ ఎస్పీలకు ఎస్పీలుగా నాన్‌క్యాడర్ 35 మంది డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతి కల్పించింది. పదోన్నతి పొందిన అధికారులు డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ సాయంత్రం ఉత్తర్వులను జారీ చేశారు. పదోన్నతి పొందిన అధికారులకు డీజీపీ అంజనీ కుమార్ అభినందనలు తెలిపారు. కాగా, 2009 బ్యాచ్‌కు చెందిన సుమారు 200 మంది ఎస్సైలకు ఇన్‌స్పెక్టర్లుగా, 1996, 98 బ్యాచ్‌కు చెందిన 160 మందికి పైగా ఇన్‌స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతి కల్పించడానికి సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. దాని క్లియరెన్స్‌కు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం.

## ఎల్‌బీ కళాశాలలో నిధుల దుర్వినియోగం

**విచారణ జరపాలని బక్క జడ్సన్ డిమాండ్**



**హనుమకొండ, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** జిల్లా కేంద్రంలోని లాల్ బహదూర్ కళాశాల కుంభకోణాలపై సోషల్ ఆడిట్ జరగాలని కాంగ్రెస్ నాయకుడు బక్క జడ్సన్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో మీడియాతో ఆయన శనివారం మాట్లాడారు. ఎల్బీ కళాశాలలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిధులకు సంబంధించిన తీవ్రమైన ఆర్థిక కుంభకోణాలను గుర్తించారని చెప్పారు. గత 8సంవత్సరాలలో కళాశాల అభివృద్ధి నిధులు, ప్రత్యేక రుసుము ఖాతాలు, యూజీసీ నిధులను ఎటువంటి భయం లేకుండా కళాశాల కార్యదర్శులు దారి మళ్లించారని ఆరోపించారు. 110 మంది విద్యార్థుల హాస్టల్ సదుపాయం కోసం యూజీసీ రూ.1.1 కోట్లు మంజూరు చేసిందని, భవనం రెండవ అంతస్తులో నిర్మించని గదుల విషయంలో సమర్పించిన తప్పుడు వినియోగ ధృవీకరణ పత్రం అసంపూర్ణంగా ఉందన్నారు. కొత్త మరుగుదొడ్ల నిర్మాణం, పుస్తకాల కొనుగోలు లైబ్రరీ షెల్ఫ్ మొదలైన వాటికి అదనంగా యూజీసీ రూ.1లక్ష మంజూరు చేసిందని అన్నారు. తప్పుడు రశీదులు కల్పిత వినియోగ ధృవీకరణ పత్రాన్ని సమర్పించడం ద్వారా అవినీతి చోటు చేసుకొందని ఆరోపించారు. స్పోర్ట్స్ సదుపాయం కోసం సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి రూ.12.0 లక్షలను యూజీసీ మంజూరు చేస్తే తాత్కాలిక ఇసుక పొర వేసి లక్షల్లో కాజేశారన్నారు. ఎల్ బీ కాలేజి మోసాలకు పాల్పడిన సభ్యులను శిక్షించాలని, యూజీసీ దర్యాప్తు చేసి సౌకర్యాలను పునర్నిర్మించాలని ఆయన కోరారు.

## ప్రధానిని ఒప్పించి తెలంగాణలో టెక్స్‌టైల్స్ పార్క్ తీసుకోచ్చా

**ఏర్పాటుకు సహకరించని రాష్ట్ర ప్రభుత్వం**

**కేంద్ర బడ్జట్‌లో ఆరు శాతం రైతుల కోసం ఖర్చు చేస్తున్నాం**



**వరంగల్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించటం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఎంవోయూకు కేంద్రం సిద్దంగా ఉన్నప్పటికీ తెలంగాణ సర్కార్ ముందుకు రావటం లేదని విమర్శించారు. ప్రధానమంత్రితో గొడవ పడి మరీ తెలంగాణలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు ఒప్పించానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో మాత్రమే దేశంలోని రైతులకు లబ్ది చేకూరుతోందని తెలిపారు. సబ్సిడీ రూపంలో ఎకరాకు 18వేల 600, కిసాన్ సమ్మాన్ నిధి రూపంలో ఆరు వేలు ఇస్తున్నామన్నారు. రెండు ఎకరాలు ఉన్న రైతుకు రూ.43 వేలు పది ఎకరాల రైతుకు లక్షా 92వేల రూపాయలు లబ్ది చేకూరుతోందని చెప్పారు. కేంద్ర బడ్జట్‌లో సుమారు ఆరు శాతం రైతుల కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయాలతో బియ్యం ఎగుమతులు పెరిగి నూనె దిగుమతులు తగ్గాయన్నారు. పత్తి పంటకు 75 శాతం మద్దతు ధర పెంచామన్నారు. తెలంగాణలో ధాన్యం కొనుగోలు కోసం ఏడాదికి 26వేల 356కోట్లు కేంద్రం ఖర్చు చేస్తోందని తెలిపారు. భారత బ్రాండ్ పేరుతో యూరియాను రైతులకు అందజేస్తున్నామని మోదీ హయాంలో రైతులకు యూరియా పుష్కలంగా అందుబాటులో ఉందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కేసీఆర్‌పై అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్న మంత్రి సత్యవతి రాథోడ్

**కేసీఆర్ పేరును పచ్చబొట్టుగా వేయించుకున్న మంత్రి**

**హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్. కేసీఆర్ పేరును ఆమె తన చేతికి పచ్చబొట్టుగా వేయించుకున్నారు. గిరిజన యోధుడు కొమురంభీమ్ సహచరుని వారసులు ఆ పచ్చబొట్టు వేయడం విశేషం. జూన్ 2 నుంచి జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లోని బంజారాభవన్‌లో నిర్వహించిన గిరిజన సంస్కృతి ఉత్సవాల్లో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆదివాసీ, బంజారాలు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే ఆదివాసీ బంజారాలు సిద్ధం చేసిన వివిధ రకాల ఉత్పత్తులు, ఫొటో ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. ఆదివాసీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తున్న సమయంలో పచ్చబొట్టు స్టాల్ కూడా కనిపించడంతో మంత్రి సత్యవతి రాథోడ్ తన చేతిపై కేసీఆర్ పేరును పచ్చబొట్టుగా వేయాలని కోరారు. పచ్చబొట్టు వేయించుకోవడం అనేది నొప్పితో కూడినది అని నిర్వాహకులు చెప్పినప్పటికీ కేసీఆర్ పేరును పచ్చబొట్టుగా వేయాల్సిందేనని మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. ఇక ఆమె నొప్పిని భరిస్తూ సీఎం కేసీఆర్ పేరును పచ్చబొట్టుగా వేయించుకున్నారు.






## తెలంగాణలో భానుడి భగభగలు

**రాష్ట్ర వ్యాప్తంగా నమోదవుతున్న తీవ్ర ఉష్ణోగ్రతలు**

**సాధారణం కన్నా 4 నుండి 6.5 డిగ్రీలు అధికం**

**హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో ఇంకా ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు ప్రతాపాన్ని చూపాయి. 47 మండలాల్లో వడగాలులతో జనం అల్లాడిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట, మణుగూరు, ఖమ్మం జిల్లాలో సింగరేణి, వేంసూరు మండలాల్లో వడగాలులకు జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక్కడ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 6.5 డిగ్రీలపైన నమోదయ్యాయి. ఇక శనివారం తెలంగాణ వ్యాప్తంగా పది మండలాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 45-46.5 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 7 మండలాలు, ఖమ్మంలో 7, హనుమకొండ 4, మహబూబాబాద్ 4, సూర్యాపేట 4, జనగామ 3, కుమురం భీం ఆసిఫాబాద్ 3, పెద్దపల్లి 3, సిద్దిపేట 3, వరంగల్ 3, ఆదిలాబాద్ 2, నల్గొండ 2, కరీంనగర్ జిల్లాలో 2 మండలాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా నమోదైంది. శని, ఆదివారాల్లోనూ తెలంగాణలో వేడిగాలులు వీచే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, కొత్తగూడెం, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు కేరళ, తమిళనాడు రాష్ట్రాలపై కొనసాగుతుండగా, తెలుగు రాష్ట్రాలను తాకడానికి మరో 5 రోజులు పట్టనున్నాయని అధికారులు తెలిపారు.



## నేడే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

**పరీక్ష నిర్వహణలో భాగస్వాములయ్యే సిబ్బందిపై నిఘా**

**షూతో వస్తే అనుమతిలేదు**

**ఏర్పాట్లు పూర్తి.. కట్టుదిట్టమైన భద్రత**

**నిబంధనలు అతిక్రమిస్తే ఎఫ్ఐఆర్ బుక్**

**జిల్లాకొకటి చొప్పున 33 హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు**

**హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పరీక్ష నిర్వహణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అడ్డంకులు తొలగిపోయాయి. రాష్ట్రంలో 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేయగా గత అక్టోబరు 16న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించారు. ఫలితాలనూ ప్రకటించారు. అయితే పేపర్ లీక్ నేపథ్యంతో ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేశారు. రద్దయిన పరీక్షను ఆదివారం ఈ నెల 11న నిర్వహించనున్నారు. గ్రూప్-1 పోస్టుల కోసం సుమారు 3.8 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష హాల్‌టికెట్లు కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఓఎంఆర్ షీట్ పద్ధతిలో పరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరీక్ష జరగనుంది. అభ్యర్థులకు సూచనలు ఇచ్చేందుకు జిల్లాకొకటి చొప్పున 33 హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణలో భాగస్వాములయ్యే సిబ్బందిపై నిఘా పెట్టనున్నారు. పరీక్ష ప్రారంభానికి 2 గంటల ముందే కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించనున్నారు. పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే గేట్లను మూసేస్తారు. అంటే ఉదయం 10.15 గంటలలోపే పరీక్ష హాల్‌లోకి అభ్యర్థులు చేరుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత అనుమతించరు. అలాగే పరీక్ష కేంద్రంలోకి పెన్సిల్, ఇంక్‌పెన్, జెల్‌పెన్ వంటి వాటికి అనుమతి లేదు. బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌లను మాత్రమే అనుమతించనున్నారు. అభ్యర్థులు షూతో వస్తే అనుమతించరు. చెప్పులు వేసుకుని రావాలి. నిబంధనలను అతిక్రమిస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు. ఇక గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసేందుకు పోలీస్‌శాఖ పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. ఆదివారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీ స్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. పరీక్ష కేంద్రాలకు సమీపంలోని అన్ని ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని కమిషనరేట్లు, ఎస్పీ కా ర్యాలయాల పరిధిలో ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్ష కేంద్రానికి 500 మీటర్ల దూరం వరకు జనం గుమిగూడరాదని ఆదేశాలిచ్చారు.



## స్నేహ పౌల్ట్రీ ఫామ్ నుండి దుర్వాసన

● పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన యువకులు



పెబ్బేరు, జూన్ 10(తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి గ్రామానికి సమీపంలో వున్న స్నేహ పౌల్ట్రీ ఫామ్ నుండి భరించలేనంత దుర్వాసనతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పౌల్ట్రీ ఫామ్ పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన యువకులు శనివారం పంచాయతీ కార్యదర్శి మల్లయ్య యాదవ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి, మొరం దందాను అరికట్టాలని డివైఎఫ్ఐ ఆందోళన



దామెర, జూన్ 10 (తీన్మార్ న్యూస్):

మండలంలోని, గ్రామాల్లో జరుగుతున్న మట్టి, మెరం దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే మండలంలోని చెరువులు, గుట్టలు నుంచి మట్టిని, మోరం ను జెసిబి ద్వారా తీస్తూ ట్రాక్టర్ల ద్వార అక్రమంగా రవాణా చేస్తూ ప్రజల నుంచి వేలాది రూపాయలు దండుకుంటున్నారు. చెరువులో నుంచి మట్టిని తీయాలంటే ఇరిగేషన్, మైనింగ్ శాఖల ద్వారా అనుమతులు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నప్పటికీ, అవేమీ పాటించకుండా కొంతమంది అక్రమ దారులు తమ కనుసన్నాల్లోనే ఈ అక్రమ దందా కు పాల్పడుతున్నారు. ఇంత అక్రమ దందా నడుస్తున్నప్పటికీ ప్రభుత్వం అధికారులు ఎందుకు స్పందించడం లేదని తిరుపతి ప్రశ్నించారు. అధికారులు కూడా అక్రమ దారులకు అండదండలు ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చెరువులు కుంటల మీద ప్రభుత్వం పండగలు నిర్వహిస్తుంటే, అలాంటి చెరువులే లేకుండా అక్రమణదారులు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వము, అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామెర మండల ప్రజా సంఘాల సమన్వయ కన్వీనర్ పొన్నం సంతోష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు మాటూరి సతీష్, ఓర్సు సంతోష్, సంపంగి నరేష్ పాల్గొన్నారు.

## అక్రమ ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల పైన పోరాటం చేద్దాం

● ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




హన్మకొండ, జూన్ 10 (తీన్మార్ న్యూస్):

జిల్లాలో విచ్చలవిడిగా విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల పైన పోరాటం చేయ్యాలని ఏబీ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. ఏకాశిలా పార్కులో ఏబీఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్య ధితిగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం సిగ్గు చెటని మంద నరేష్ అన్నారు ఐఐటీ, నీట్, సివిల్స్ ఫౌండేషన్ కోర్సులు ఫీజులతో అదేవిధంగా ఏసీ నాన్ ఏసీ పేర్లతో ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్న విద్యా సంస్థల ముందు ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు విద్య హక్కు చట్టం ప్రకారంగా ప్రైవేట్ విద్యాసంస్థలలలో 25శాతం సీట్లు నిరుపేద విద్యార్థులకు ఇవ్వడం లేదని అన్నారు ప్రైవేట్ విద్యాసంస్థల అధిక దోపిడీనీ నిరాశిస్తూ ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తాం అని మంద నరేష్ అన్నారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు మచ్చ పవన్ కళ్యాణ్ ఉపాధ్యక్షులు సుధగాని మధు గౌడ్ జిల్లా నాయకులు గురుక జగన్ సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో చేతివాటం

● అధికారుల పర్యవేక్షణ కరువు ● కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం



పెబ్బేరు, జూన్ 10(తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మున్సిపాలిటీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడంతో కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యంగా మారింది. ప్రతి పనిలోనూ నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడం ఆనవాయితీగా మారింది. వివిధ వార్డుల్లో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులను నాసిరకంగా చేపడుతుండటంతో అవి ఎంతోకాలం ప్రజలకు ఉపయోగపడవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల డ్రైనేజీ నిర్మాణంలో కాంట్రాక్టరు నాసిరకంగా పనులు చేపట్టాడు. దీంతో నిర్మాణంలో ఉండగానే డ్రైనేజీ పగుళ్లు తేలి విరిగిపడింది.

**పట్టించుకోని అధికారులు..**

కోట్లాది రూపాయల ప్రజా ధనం వినియోగించి చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ పనులకు టెండర్లు ఆహ్వానించి, కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడంతోనే సరిపెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆర్భాటంగా చేపడుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తుండగా, పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జంక్షన్లలో నాసిరకం మట్టి నింపుతున్న విషయమై మున్సిపల్ ఇంజనీర్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు.

**అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టింది**




పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ప్రదాన రోడ్డుకు ఇరువైపులా కోట్ల బడ్జెట్ నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణం ఒకవైపు నిర్మిస్తుంటే ఒకవైపు పడిపోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం ఉదయం విరిగిపడిన మురుగు కాలువల నిర్మాణాలను, డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అసంతృప్తి పనులపై వార్తాపత్రికలలో ప్రచురితమైన అధికారులు నిమ్మకు నీరెత్తినటు వ్యవహరించడం తగదని, వెంటనే డ్రైనేజీ పనులను పర్యవేక్షించి నాణ్యంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. **- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి**

# మత్స్య కారులకు చేయూత









● జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్

ములుగు, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

చేపలు పెంచే మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తుందని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలోభాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన భవన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన చేప వంటకాల పండుగను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్ నిర్వహకులకో జడ్పీ చైర్మన్ మాట్లాడారు. అనంతరం వారు చేప వంటకాలు చేసే విధానాన్ని పరిశీలించి స్వయంగా ఆయన కూడా వారి పనులలో పాలు పంచుకున్నారు. అనంతరం చేప వంటకాలను రుచి చూసిన ఆయన చేపలు ఆరోగ్యానికి మంచివని రోజు తిన్న ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని పలుసూచనలు ఇచ్చారు. ఈ మేరకు ఆయనమాట్లాడుతూ చేప, రొయ్య పిల్లలను వంద శాతం రాయితీతో అందిస్తుందని, ఈ పథకంద్వారా లక్షల మంది మత్స్య కార్మికులు ఉపాధి పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ శ్రీపతి, కార్యాలయ సిబ్బంది రమేష్, సముద్రాల మౌనిక, ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్ రాం నాయక్, కోగిల మహేష్, మడుతనపల్లి మోహన్, తుమ్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

● అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేస్తాం

● గుండ బోయిన రమేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

● కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క



ములుగు, జూన్ 10 (తీన్మార్ న్యూస్):

ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ములుగు పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుండ బోయిన రమేష్ యాదవ్ ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక జరగగా కండువా కప్పి పార్టీలోకి సీతక్క ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర కెసిఆర్ పాలన లో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదని తెలంగాణ వస్తే మన బ్రతుకులు మారుతాయి మన బాధలు తీరుతాయి అని నమ్మిన ప్రజలను కెసిఆర్ నట్టేట ముంచిన పరిస్థితి కెసిఆర్ కి ఎన్నికల రాగానే ప్రజలు గుర్తుకు వస్తారు హామీలు ఇస్తారు దశాబ్ది వేడుకల పేరుతో ప్రజల సొమ్ముతో ఎన్నికల ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు కాలం చెల్లింది, కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తెలంగాణలో పునరావృతం అవుతాయి అని పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి రావడం కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని సీతక్క కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపల్లి శివయ్య, పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్ జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ షకీల్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య సహకార సంఘం డైరెక్టర్ కొడెం బాలకృష్ణ, కిసాన్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒజ్జల లింగయ్య, మాజీ వార్డు సభ్యులు ఓం ప్రకాష్, ఓరుగంటి అనీల్, జాఫర్ తదితరులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాయల నాగేశ్వరరావు



తిరుమలాయపాలెం, జూన్ 10 (తీన్మార్ న్యూస్):

తిరుమలాయపాలెం గ్రామంలో శ్రీ మడలేశ్వరస్వామి సమేత సీతలమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను పూజారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు, ఎన్యస్యుఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యాపారవేత్త మృతి



కూసుమంచి, జూన్ 10 (తీన్మార్ న్యూస్):

ఇటీవల వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి యువత, వృద్దులు గుండెపోటుతో మరణిస్తున్నారు. కూసుమంచి మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు కూరపాటి వేణు హైద్రాబాద్ లో ఓ ప్రవేట్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ చేపిచుకున్నారు. శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. మంచి రాజకీయ భవిష్యత్ ఉన్న కూరాపాటి వేణు మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. అందరితో కలుపుగోలుగా ఉండే వేణు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు, సోషల్ మీడియాలో పలువురు మృతికి సంతాపం తెలిపారు.

## ఉండాలి యాదమ్మకు రూ. 50వేల ఆర్థిక సహాయం

● అందజేసిన కుంభ అనిల్ కుమార్ రెడ్డి

● భారీ వర్షానికి ధ్వంసమైన ఇల్లు

వలిగొండ, జూన్ 10(తీన్మార్ న్యూస్):



వలిగొండలో గురువారం భారీ వడగల్బులు వర్షానికి ఉండాలి యాదమ్మ ఇల్లు పూర్తిగా ధ్వంసం కావడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆ కుటుంబానికి పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో బోళ్ల లలిత శ్రీనివాస్, కంకాల కృష్ణయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో ఒండ్రు మట్టిని తవ్వేస్తున్నారు





**మక్తల్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):**

మక్తల్లో ప్రసిద్ధిగాంచిన పెద్ద చెరువు నుంచి ఒండ్రు మట్టిని ఏలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఇటుక బట్టీలకు టిప్పర్లతో తరలిస్తున్నారు. రైతు పంట పొలాలకు తరలించాల్సిన ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలించడం ఇదేమి చోద్యం అని చెరువు ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలించడం ద్వారా రైతుల పంట పొలాలకు మొండిచేయిగా మిగులుతుంది, కొద్దిపాటి అధికార యంత్రంగంతో అనుమతులు పొంది రాత్రింబగళ్లు విరామం లేకుండా ఎన్ని టిప్పర్లకు అనుమతులు ఉన్నాయో ఎన్నింటినీ తరలిస్తున్నారో తేడా లేకుండా తరలించడం సమంజసం కాదనీ , ఎలాంటి లెక్క పత్రం లేకుండా అధికార పార్టీ అండదండలతో ఒండ్రు మట్టి తరలింపు జరుగుతుందని ఆపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఒండ్రు మట్టిని ఆపాలని కోరారు.

## ఈనెల 12న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్



**మక్తల్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 12న సోమవారం తెలంగాణ రన్ మక్తల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మక్తల్ నల్లజానమ్మ గుడి నుండి అంబేద్కర్ చివరస్త వరకు పరుగు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై పర్వతాలు, విశ్రాంత పీఈటి, బి.గోపాలం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తెలంగాణ పరుగును ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఉదయం 6 గంటలకు నలజానమ్మ గుడి దగ్గర పరుగును ప్రారంభిస్తారని వారు తెలిపారు. మక్తల్ మండలంలోని పీఈటీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువతి యువకులు, విద్యార్థులు, బాలబాలికలు, ఆసక్తి గల వారందరూ అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ పరుగును విజయవంతం చేయగలరని వారు కోరినారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపు



**మక్తల్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):**

జక్లేర్ గ్రామములో భావన నిర్మాణ కార్మికులకు ప్రగతిశీల తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఇఫ్టు) కార్మికులని ఆదుకోవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ లకు పోరాటం చేస్తే లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ క్యాంపులో 50 టెస్టులు ఉచితంగా చేస్తారు. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ నర్సింలు మరియు భవన నిర్మాణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప ప్రారంభించారు. కార్యక్రమంలో క్యాంప్ జిల్లా కోఆర్డినేటర్ నాయుమ్, గ్రామ కరోబార్ సిద్దు, బాలరాజు, ఆనంద్ కావలి బాలప్ప మరియు గ్రామ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కేంద్రంలో హజ్ యాత్రికులను సన్మానించిన వాకిటి శ్రీహరి



**మక్తల్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):**

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు హజ్ యాత్రకు వెళ్తున్న సయ్యద్ భక్తవార్ మరియు ఎండి షఫీను మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి నరసింహులు, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, నాగేందర్, నూరుద్దిన్, అబ్దుల్ రెహ్మాన్, వసమొద్దిన్, ఫాయాజ్, మహమ్మద్, చెన్నయ్య గౌడ్, గుంతలి రవి కుమార్ రాజేందర్, ఇబ్రహీం మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణ సదుపాయం

- వలిగొండ ఎంపీడీవో గీతారెడ్డి

**వలిగొండ, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :**

వలిగొండ మండల పరిధిలోని వివిధ బిసి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వము లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నది. ఇట్టి రుణం పొందుటకు తేదీ 6-6-2023 నుండి 20.6 2023 వరకు మీసేవ కేంద్రాల ద్వారా ఓబి ఎంఎంఎస్ సైట్లో నమోదు చేసుకొని అట్టి దరఖాస్తు సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో అందజేయవలెను. దరఖాస్తుదారుడు ఈ క్రింద తెలిపిన అర్హతలు కలిగి ఉండవలెను.

1. వయసు 18 సంవత్సరముల నుండి 55 సంవత్సరముల వరకు (2. జూన్2023 వరకు).
2. ఆదాయము సంవత్సరమునకు 1.50 లక్షలు మించి ఉండరాదు
3. గతంలో (ఐదు సంవత్సరముల నుండి) ఎటువంటి రుణ సదుపాయము పొంది ఉండకూడదు
4. ఆదాయ సర్టిఫికెట్ గత సంవత్సరంలోది కూడా వర్తిస్తుంది.

దరఖాస్తుతో పాటు వారి కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువ పత్రం, మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా జతపరచవలెను.అట్టి దరఖాస్తులు మండల కార్యాలయంలో 20.6.2023 సాయంత్రం లోపు అందచేయవలెను విలేకరుల సమావేశంలో ఎంపీడీవో తెలియజేశారు.

## ఉద్యమకారుడుకి దక్కిన అరుదైన గౌరవం

- మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బైరం సంపత్



**మిర్యాలగూడ, జూన్ 10(తీన్మార్ న్యూస్):**

మలిదశ తెలంగాణ పోరాటంలో తొలి నుండి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన నాయకులకు పార్టీ ఏనాడు అన్యాయం చేయదని మరోసారి చైర్మన్ పదవితో రుజువైంది. మొదటినుండి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ, పార్టీకి విధేయులుగా ఉంటున్న వారికి పదవులు దక్కడం విశేషం. మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన ఉమ్మడి బైరం బుచ్చయ్య (సంపత్)కు మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో 2007 నుండి స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన వివిధ కార్యక్రమాలలో ముందు నడుస్తూ నడిపిస్తూ చురుకైన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ, స్వరాష్ట్ర స్థాపన కావాలని బలమైన కాంక్షతో ఆనాడు ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, ఉద్యమంలో పాల్గొనడంతోనే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని తెలియజేశారు. నా మీద నమ్మకం తోటి నాకు ఇంతటి పదవిని ఇవ్వబోతున్నటువంటి బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే భాస్కర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం పార్టీ నా మీద పెద్ద బాధ్యతను పెట్టిందని దానిని సక్రమంగా నిర్వర్తిస్తానని నా వెంట ఉంటూ అన్ని వేళలో నాతో పాటు పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి బీఆర్ఎస్ కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గట్టు నిఖిల్



**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 10(తీన్మార్ న్యూస్):**

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ బారాస గ్రామ శాఖ అధ్యక్షులు తుపాకీ బాలరాజు తమ్ముడు అయిన తూపాకి మధు వివాహానికి బారాస జిల్లా నాయకులు గట్టు తేజస్వి నిఖిల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఉప సర్పంచ్ సీతా రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తే దళారీ వ్యవస్థ వస్తది

**సంగారెడ్డి, తీన్మార్ న్యూస్**

సుపరిపాలన దినోత్సవంలో మంత్రి హరీష్ రావు మాట్లాడారు. ఏపీలో సీఎం జగన్, చంద్రబాబు లపై మంత్రి పరోక్ష విమర్శలు చేసారు. ఆనాడు మనకు ఓ సీఎం ఉన్నాడు. ఏమైనా అంటే అంతా హైటెక్ అంటాడు.. అడ్మినిస్ట్రేషన్ అంటాడు. ఈనాడు ఏమైంది అక్కడ ఇద్దరు కలిసి రాష్ట్రాన్ని ఆగం చేశారు. తెలంగాణ వస్తే నక్సలైట్ల రాజ్యం వస్తుందని..హైదరాబాద్ ల కర్ఫ్యూ ఉంటుందని.. అంతా చీకటేనని చాలా మంది చెప్పారు. ఈ 9 ఏళ్లలో అది నిజం కాదని కేసీఆర్ చేసి చూపెట్టారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచింది..కేంద్రమే తెలంగాణకి అవార్డులు ఇస్తుంది. రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న వ్యతిరేక శక్తులకు ఇది చెంపపెట్టు. తెలంగాణ విభజనని వ్యతిరేకించి తప్పు పని చేశానని లగడపాటి అన్నట్టు గుర్తు...ప్రస్తుతం ఆయన రాజకీయాల్లో లేడు. నవ్విన చోటే నాప పండు పండించినట్టు కేసీఆర్ తల ఎత్తుకునేలా చేశారు. కాంగ్రెస్ వాళ్లు మళ్ళీ వస్తే దళారీ వ్యవస్థ రాజ్యామేలుతుంది.

# టిబిని నిర్లక్ష్యం చేయొద్దు



- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్

**రాజోలి, జూన్ 10(తీన్మార్ న్యూస్):**

మండల పరిధిలోని అశోక్ నగర్ గ్రామం లో టిబి సర్వేలు చేశారు. ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారి వివరాలు అడిగితెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ మాట్లాడుతూ దగ్గు, జ్వరము, ఆయాసం, బరువు తగ్గడం, గళ్ళ పడటం ఇలాంటి లక్షణాలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆయన అన్నారు. టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని అన్నారు. టిబి మందులు 6నెలల వరకు వాడితే పూర్తిగా తగ్గుతుందని ఆయన అన్నారు. టిబి మందులను రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన మాట్లాడుతూ తెలిపారు. పొగత్రాగడం, మత్తు పదార్థాలు సేవిస్తున్న వారూ వాటిని విడచి పెట్టాలని ఆయన అన్నారు. టిబి మందులతో పాటు పౌష్ఠిక ఆహారం తీసుకోవాలని అప్పుడే వారు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, జిల్లా టిబి కో ఆర్డినేటర్ సాదిక్, గురుబసయ్య, ఆశా కార్యకర్త నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## వివాదాస్పదంగా ఆర్టీసీ ఫ్లెక్సీ




- అతి తక్కువ టికెట్లు అమ్మిన సిబ్బంది ఫొటోలతో ఏర్పాటు

**మేడ్చల్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):**

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో టీఎస్ఆర్టీసీ అధికారులు ఇటీవల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదంగా మారింది. మే నెలలో అతి తక్కువ టికెట్లు అమ్మిన సిబ్బంది ఫొటోలతో డిపోలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఇలాంటి ఫ్లెక్సీలు హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలో పలు డిపోల్లో ఏర్పాటు చేసినట్లు తెలిసింది. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తామేదో తప్పు చేసిన ట్లు ఫొటోలు ప్రదర్శించడంపై మండిపడుతున్నారు. టీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీరుపై కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రజలు కొనకపోతే తామేం చేయాలని ఆర్టీసీ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై బస్ భవనం ఎదుట సీఎం, ఎండీ సజ్జనార్ ఫ్లెక్సీలను తాము కూడా ఏర్పాటు చేస్తామని కార్మిక నేతలు హెచ్చరికలు జారీ చేశారు. వివాదస్పదంగా మారిన టీఎస్ఆర్టీసీ ఫ్లెక్సీల ఏర్పాటుపై ఆర్టీసీ ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## బీసీలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



**మిర్యాలగూడ, జూన్ 10(తీన్మార్ న్యూస్):**

బీసీలలోని కొన్ని కులాలకు మాత్రమే లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ పై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు కొర్ర సురేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని, కేవలం ఓట్ల కోసమే బీసీలను లక్ష రూపాయలతో మభ్యపెడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో బీసీల ఓట్లు టిఆర్ఎస్ ప్రభుత్వానికి పడవని ఆయన అన్నారు. దళితులకు దళిత బందు ఇచ్చినట్లుగానే బీసీలకు బీసీ బందు ప్రకటించాలని బీసీలకు లక్ష బిక్షగావేసి వారి ఓట్లు దండుకునే ఆలోచన ముఖ్యమంత్రి మానుకోవాలని ఆయన అన్నారు.

## ఆర్టీసీ విలేజ్ బస్ ఆఫీసర్లకు కిట్‌లను అందిస్తున్న అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్




**కరీంనగర్, జూన్ 10 (తీన్మార్ న్యూస్):**

విలేజ్ బస్ ఆఫీసర్లు గ్రామీణ ప్రజలకు, ఆర్టీసీకీ సంధానకర్తలకు వ్యవహరిస్తారని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్ బస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేజ్ బస్ ఆఫీసర్ల కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీకి సంబంధించిన ఎలాంటి సేవల కోసమైనా ప్రజలు విలేజ్ బస్ ఆఫీసర్లను సంప్రదించవచ్చన్నారు. గ్రామాల్లో బస్సు ప్రయాణానికి దూరమవుతున్న ప్రయాణికులను వీలేజ్ బస్ ఆఫీసర్లు ఆర్టీసీ వైపు ఆకర్షితులయ్యే విధంగా కృషి చేయాలన్నారు. కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా 244 మంది సిబ్బందిని విలేజ్ బస్ ఆఫీసర్లుగా నియమించామని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ విలేజ్ బస్ ఆఫీసర్లుగా నియమితులైన సిబ్బందికి ఆర్టీసీ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలకు ఎరువుల సబ్సిడీ

- పండించిన ధాన్యానికి మద్దతు ధరే మా మొదటి ప్రాధాన్యత
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

మోదీ ప్రభుత్వం వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలుస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. పంటలు పండించేందుకు పెద్ద ఎత్తున ఎరువుల సబ్సిడీ ఇస్తూ, పండిన పంటలను సరైన మద్దతు ధరలకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తాజాగా పెంచిన పంటల మద్దతు ధర ఈ ఖరీఫ్ సీజన్ నుంచే అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. శనివారం ఆయన బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఎంఎస్పీపై గొప్ప నిర్ణయం తీసుకుంది. 2014లో దేశ వ్యవసాయ బడ్జెట్ 21,933 కోట్లు ఉంటే, తొమ్మిదేండ్లలో లక్షా 25 వేల 33 కోట్లకు అంటే 5.7 రెట్లు పెరిగిందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.28,590 కోట్ల వ్యవసాయ ఋణాల మంజూరు, 23 కోట్ల సాయిల్ హెల్త్ కార్డుల అందజేత. బియ్యం ఎగుమతుల్లో 109 శాతం పెరుగుదల. వంట నూనెల దిగుమతి బాగా తగ్గింది. ఒకప్పుడు లక్ష కోట్ల విలువైన నూనెల దిగుమతి ఉండేది. ఇప్పుడు రైతుల నుంచి నూనె గింజల సేకరణలో 1500 శాతం పెరుగుదల. పాల ఉత్పత్తి, గుడ్లు, మాంసం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని అన్నారు. గుడ్ల ఉత్పత్తిలో మూడో స్థానం, మాంసం ఉత్పత్తిలో 8వ స్థానం, పప్పుదినుసుల సేకరణ కూడా 7300 శాతం వృద్ధి సాధించింది కేంద్రం. ఎరువుల విషయంలో గత ఏడాదికి ఈ ఏడాదికి ఎరువుల రాయితీ 500 శాతం పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 20 లక్షల కోట్లు రుణ వితరణ లక్ష్యంగా కార్యాచరణ. వ్యవసాయానికి అన్ని ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తూనే.. పంటలు నష్టపోతే బీమా ఉండేలా కేంద్రం చర్యలు తీసుకుంది. ఒకప్పుడు పంటనష్టం 50 శాతం జరిగితేనే పరిహారం వచ్చేది.. ఇప్పుడు 33 శాతం నష్టం జరిగినా పరిహారం వచ్చేలా కేంద్రం చర్యలు తీసుకుంది. ఈ-నామ్ మార్కెట్లు 1260 బాగా నడుస్తున్నాయి. మత్స్య పరిశ్రమకోసం ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి కేంద్రం పెద్ద ఎత్తున చేపల ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నది. ? దేశ అవసరాలకు మించి ఉత్పత్తి చేసి, మిగతాది ఎగుమతి చేస్తున్నాం. తాజాగా పెంచిన ఎంఎస్పీ రేట్లు.. ఈ ఖరీఫ్ నుంచే అమల్లోకి వస్తుంది. పెంచిన ఎంఎస్పీ.. 2014 నుంచి చూస్తే.. ఒక్కో వ్యవసాయ ఉత్పత్తి మీద 60 నుంచి 80 శాతం పెరుగుదల ఉన్నది. ? సన్నవర్ 2014 నుంచి ఇప్పటి వరకు 80 శాతం పెరిగింది. పత్తి రైతులను ప్రోత్సహించడం కోసం, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడం కోసం .. కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో 75 శాతం ఎమ్ఎస్పీ పెంచింది. మక్క, సోయా లాంటి పంటల ఎంఎస్పీ 50 శాతం, సజ్జలపై 82 శాతం, కందులపై 52 శాతం, వరి సాధారణ రకం 1360 ఉంటే ఈరోజు 2183 రూపాయలకు పెంచిందని అన్నారు. ఎరువుల సబ్సిడీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తున్నది. ఒక్క యూరియా బస్తా 2503 రూపాయలు ఉంటే.. రైతుల నుంచి 267 రూపాయల మాత్రమే తీసుకొని మిగతాది మోడీ ప్రభుత్వం ఇస్తున్నది. డీఈపీలకు 2421 రూపాయల సబ్సిడీ కేంద్రం ఇస్తున్నది. ఒక ఎకరం ఉన్న రైతు రెంటు పంటలకు సంబంధించి 4 బస్తాల యూరియా, 4 బస్తాల డీఏపీ వాడితే 18,400 రూపాయల సబ్సిడీ రైతు కేంద్రం నుంచి పొందుతున్నాడు. పీఎం కిసాన్ కూడా కలిపితే ఒక ఎకరం ఉన్న రైతుకు 24,500 మేలు జరుగుతుంది. తెలంగాణలో 39 లక్షల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 6 వేలు ఇస్తున్నాం. 6300 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించామని అన్నారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న పంటబీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయని కారణంగా రైతులకు తీవ్ర నష్టం. సించాయ్ యోజన కింద చిన్న చిన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం కేంద్రం కృషి చేస్తుంది. దీని కింద తెలంగాణలో 11 ప్రాజెక్టులను గుర్తించి, వాటిని పూర్తి చేసుకోవడం కోసం ఇప్పటి వరకు 1248 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. తెలంగాణలో దాదాపు 23,948 కోట్ల రూపాయాలతో ఎల్సీడీసీ ద్వారా గొర్రెల పెంపకం, ఇతర వ్యవసాయ కార్యక్రమాలకు రుణాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

**ఆయిల్ పామ్ మిషన్ కింద తెలంగాణకు రూ.214 కోట్లు**

పెద్ద ఎత్తున పాడిపరిశ్రమను, మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తున్నం. ఒక్క ఎరువుల మీద 27 వేల కోట్ల రూపాయల సబ్సిడీ తెలంగాణ రైతులకు కేంద్రం అందజేసింది. మోడీ ప్రభుత్వం రాక ముందు విపరీతమైన ఎరువుల కొరత ఉండేది. రైతులు క్యూ కట్టే పరిస్థితి ఉండేది. రాష్ట్రంలో ఎరువుల కోసం గుండెపోటు తో మరణించిన సంఘటనలున్నాయి. మోడీ గారు ఎరువుల రివెల్యూషన్ తీసుకొచ్చారు. రైతులకు మేలు చేసే 'వేపపూత' యూరియాను మోడీ తీసుకొచ్చారు. 'భారత్ బ్రాండ్' పేరుతో యూరియా ప్రవేశపెట్టబోతున్నాం. నానో యూరియా రాబోతున్నది. ఇందుకు 8 ప్లాంట్లకు చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణలో ఈఅఎ ద్వారా ధాన్యం సేకరణకు కేంద్రం ఒకప్పుడు రూ.3,307 కోట్లు ఖర్చు చేస్తే ఇప్పుడు రూ.26,307 కోట్లు వెచ్చిస్తోందని అన్నారు. రూ.33 కిలో ఉన్న బియ్యంను ఉచితంగా 84 కోట్ల పేదలకు కేంద్రం ఉచితంగా ఇస్తున్నది. పండించడానికి సబ్సిడీ, కొనుగోళ్లలో ఎంఎస్పీ, పేదలకు ఉచితంగా ఇస్తున్నది. కేంద్ర పెద్దలను అనేక సార్లు అభ్యర్థించి రాష్ట్రానికి టెక్స్ టైల్ పార్కును తెస్తే.. రాష్ట్ర సర్కారు నుంచి స్పందన లేదని అయన అన్నారు.

# తెలంగాణ దృష్టి అంతా ఖమ్మం సభపైనే

- సభ సక్సెస్ తో రాజకీయ సమీకరణలు మారే అవకాశం
- సభ ఫెయిల్ కావాలని కొందరు కోరుకుంటున్నారు
- కార్యకర్తల దమ్మేందో చూపే టైమొచ్చింది
- కేసీఆర్ గుండెల్లో డప్పులు మోగేలా సభను సక్సెస్ చేయండి
- ఖమ్మంలో బీజేపీ లేదనే వాళ్లకు కనువిప్పు కలిగించండి
- ఖమ్మం జిల్లా కాషాయ ఖిల్లా అని నిరూపించండి
- అభినవ పటేల్ ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి
- బీజేపీ కార్యకర్తలకు బండి సంజయ్ కుమార్ పిలుపు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలింగ్ బూత్ సభ్యులతో టెలికాన్ఫరెన్స్
- బహిరంగ సభ సక్సెస్ కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం"

'ఖమ్మంలో బీజేపీ ఎక్కడుంది? అక్కడ లక్ష మందితో బహిరంగ సభను నిర్వహించే సత్తా ఖమ్మం బీజేపీ నాయకులకు ఉందా? ఖమ్మం బీజేపీ నాయకులకు సభ నిర్వహించడమే చేతకాదు" అనే దుష్ప్రచారం జరుగుతోంది. మీ తరపున నేను సవాల్ ను స్వీకరించిన. ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించే టైమొచ్చింది. దుష్ప్రచారం చేస్తున్న నేతలకు కనువిప్పు కలిగేలా కనీవినీ ఎరగని రీతిలో బహిరంగ సభను సక్సెస్ చేద్దాం. అందుకోసం మీరంతా కసితో పనిచేయండి"అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ రోజు ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలింగ్ బూత్ కమిటీల సభ్యులు, ఆపై స్థాయి నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్న ఈ కాన్ఫరెన్స్ లో బండి సంజయ్ మాట్లాడుతూ ఈనెల 15న ఖమ్మంలో లక్ష మందితో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారు. ఇది ఖమ్మం జిల్లా కార్యకర్తలకు మంచి అవకాశం. సభకు 5 రోజులే సమయముంది. ప్రతి ఒక్కరూ సీరియస్‌గా కష్టపడి కసితో పనిచేయాలి. ఖమ్మం జిల్లాలో అసలు బీజేపీయే లేదని పెద్ద ఎత్తున దుష్ప్రచారం జరుగుతోంది. ఆ జిల్లా నేతలకు బహిరంగ సభ నిర్వహించడం చేతకాదని చాలా మంది సవాల్ విసురుతున్నారు. మీ తరపున నేను సవాల్ ను స్వీకరించిన. ఇది మనందరికీ ప్రతిష్టాత్మకమైన అంశం. హేళన చేస్తన్న వాళ్లకు గుణపాఠం చెప్పేలా, కనువిప్పు కలిగేలా బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలి. అందులో భాగంగా పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభను సక్సెస్ చేయాలి. బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్న నేతలందరికీ కనువిప్పు కావాలి. సభ సక్సెస్ తో ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించాలి. ఖమ్మంలో కాషాయ కార్యకర్తలంతా గల్లా ఎగరేసేలా సభను సక్సెస్ చేయాలి. అభినవ సర్దార్ వల్లభాయి పటేల్ అమిత్ షా ఖమ్మం కార్యకర్తలకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి. తెలంగాణలోని రాజకీయ విశ్లేషకులు, మీడియా అంతా ఖమ్మంలో నిర్వహించబోయే బీజేపీ బహిరంగ సభపై దృష్టిని కేంద్రీకరించారు. ఖమ్మంలో సభ సక్సెస్ కాదు.. ఎట్లా సభ నిర్వహిస్తారో చూద్దామని కొంతమంది అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం బీజేపీ కార్యకర్తలంతా మరింత కసితో పనిచేయాలి. కేసీఆర్ కు, కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేలా సభను సక్సెస్ చేయాలి. తెలంగాణలో చరిత్ర సృష్టించాలి. ఈ బహిరంగ సభ సక్సెస్ తో కేసీఆర్ గుండెల్లో డప్పులు మోగాలి. ఖమ్మం కార్యకర్తలంతా బరిగీసి కొట్లాడతారనే సంకేతాలు ఇచ్చే విధంగా బహిరంగ సభను విజయవంతం చేయాలి. ఖమ్మంలో బీజేపీ సభ సక్సెస్ అవుతుందా? లేదా? అనే ఉత్కంఠతో చాలామంది ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే తెలంగాణలో బీజేపీ నిర్వహించిన సభలన్నీ సక్సెస్ అయ్యాయి. ఇప్పుడు అందరి దృష్టి ఖమ్మంపై నెలకొంది. కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి, కసితో పనిచేసి సభను సక్సెస్ చేయండి. అందులో భాగంగా మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలి. ఇంటింటికీ తిరిగి బొట్టు పెట్టి సభకు రావాలని ఆహ్వానించండి. ప్రజా, కుల సంఘాలను, వ్యాపారులను సభకు ఆహ్వానించండి. "నేను ఖమ్మం సభకు పోతున్నా... మీరూ వస్తున్నారా?" అంటూ విస్తృత ప్రచారం నిర్వహించండి.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖమ్మం రావడం జిల్లా నాయకులు, కార్యకర్తలకు అందివచ్చిన మంచి అవకాశం. దీనిని సద్వినియోగం చేసుకోండి. ఖమ్మంలో బహిరంగ సభను సక్సెస్ చేస్తే తెలంగాణలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. నిన్న నేను ఖమ్మం వచ్చిన. సభ ఏర్పాట్లపై నిర్వహించిన ప్రిపరేటరీ మీటింగ్ లో కార్యకర్తల జోష్ చూసిన. సభ సక్సెస్ అవుతుందనే నమ్మకం, భరోసా కలిగింది. అదే ఉత్సాహంతో సమిష్టిగా పనిచేసి సభను సక్సెస్ చేయాలని కోరుతున్నా నని అన్నారు.

# న్యాయవాది రవీందర్ రెడ్డి మరణం పట్ల మంత్రి వేములగ్భ్రాంతి

- రవీందర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

ప్రముఖ న్యాయవాది పొద్దుటూరి రవీందర్ రెడ్డి ఆకస్మిక మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొంపల్లిలో ఆయన పార్థివదేహానికి మంత్రి నివాళులు అర్పించి,అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తన కుటుంబ దగ్గరి అత్మీయులు అడ్వొకేట్ పొద్దుటూరి రవీందర్ రెడ్డి (ఖఖ) మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ఓదార్చాం

## ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన మందమర్రి నేతలు

దేవరకొండ, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క చేస్తున్న మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో మందమర్రి కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలో నిర్వహించే సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ×పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ పిసిసి మెంబర్ నూకల రమేష్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్ జిల్లా డేలీగేట్ పుల్లూరి లక్ష్మణ్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రజిని ఎండి జమీల్ సుకూరు రంజిత్ కనకంరాజు వడ్లూరి సునీల్ కుమార్ చోటే మియా శ్రీకాంత్ కొత్తూరి ఆశన్న శ్రీనివాస్ చేగొండ శంకరయ్య రాధా స్వరూప స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం చేసిన ఎమ్మెల్సీ తోట..

మండపేట, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండపేటలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. మండపేట నియోజక వర్గ ప్రజలకు 24 /7 అందుబాటులో ఉండాలన్న ఏకైక సంకల్పంతో ఆయన మండపేట పట్టణంలో సొంత ఇంటిని కొనుగోలు చేశారు. పట్టణంలోని విజయలక్ష్మి నగర్ లో ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సుధా తిరుమల మెడోస్ అపార్ట్ మెంటులో ఓ ప్లాటును కొనుగోలు చేశారు. శుక్రవారం రాత్రి తోట సతీమణి సూర్యకుమారి, తనయుడు పృథ్వీరాజ్ లు సొంత గృహంలోకి అడుగు పెట్టి పాలు పొంగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హైదరాబాద్ లో వివాహానికి హాజరవ్వడంతో ఆయన భార్య, కుమారుడు కొత్త ఇంటిలోకి ప్రవేశించి పూజలు నిర్వహించారు. తోట మండపేటలోనే మకాం ఉంటున్నారని తెలియడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. వారంలో ఎక్కువ రోజులు మండపేటలో గడుపుతున్నప్పటికీ పార్టీ కేడర్ లో కొంత మేర స్థానికంగా లేరన్న నిరుత్సాహం కనిపించేది. తోట త్రిమూర్తులు స్థానికంగా సొంత ఇల్లు ఏర్పాటు చేసుకుని ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియడంతో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డితో టీడీపీ నేతల భేటీ

- సంతపేటలోని నివాసం వద్ద ఆత్మీయ స్వాగతం పలికిన ఆనం

నెల్లూరు, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

శనివారం నాడు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డితో టీడీపీ నేతలు భేటీ అయ్యారు. వారికి అయన సంతపేటలోని తన ఇంటి దగ్గర శాలువలు కప్పి స్వాగతం పలికారు. యువగళం పాదయాత్రతో పాటు రాజకీయ పరిణామాలు, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, నెల్లూరు, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బీసీ జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ రమణ, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మహిళకు అండగా నిలిచిన మంత్రి వేముల

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం కేంద్రానికి చెందిన నర్సుబాయి (60 సంవత్సరాలు) కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతూ చికిత్స కొరకు నిమ్స్ లో చేరగా, డబ్బులకు ఇబ్బంది అవుతుండటంతో ప్రభుత్వం నుండి సహాయం చేయాలని మంత్రిని స్థానిక ప్రజాప్రతినిధులు కోరగా...ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో సిఎం సహాయ నిధి నుండి 150000 రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి శనివారం మంత్రుల నివాస సముదాయంలోని తన అధికారిక నివాసంలో బాధిత మహిళ కుటుంబ సభ్యులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు. వెంటనే స్పందించి చికిత్స కోసం ఎల్ఓసి అందజేసిన మంత్రి వేములకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎయిర్ పోర్టులో యువతి ఆత్మహత్యాయత్నం

శంషాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

శంషాబాద్ ఎయిర్పోర్ట్ వద్ద ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అర్ధరాత్రి కలకలం సృష్టించింది. ఎయిర్పోర్ట్ టెర్మినల్ పై నుండి కిందకు దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అయితే సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఎయిర్పోర్ట్ సిఐఎస్ఎఫ్ అధికారులతో పాటు ఎయిర్పోర్ట్ రక్షా సిబ్బంది యువతిని కాపాడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన యువతి బెంగళూరుకు చెందిన శ్వేత గా సిఐఎస్ఎఫ్ అధికారులు గుర్తించారు. ఇండిగో విమానంలో హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్ళేందుకు గాను గత రాత్రి 11 గంటలకు శ్వేత శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వచ్చింది. అయితే ఏం జరిగిందో తెలియదు గానీ ఉన్నట్టుండి ఎయిర్పోర్ట్ టెర్మినల్ బిల్డింగ్ పై నుండి కిందకు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించడం కలకలం రేపింది. ఆత్మహత్యాయత్నానికి ప్రేమ వ్యవహారమే కారణంగా తెలుస్తోంది. కర్నూలు జిల్లా కు చెందిన ఓ యువకుడిని శ్వేత ప్రేమించినట్టు తెలుస్తోంది. అయితే ఇద్దరు ఏర్పోర్ట్ వచ్చినప్పటికీ ఇద్దరి మధ్య ఏదో గొడవ జరగడంతో శ్వేత ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్టు గుర్తించారు. ఈ మేరకు శ్వేతను శంషాబాద్ ఆర్జిఐఏ పోలీసులకు అప్పగించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

## అమిత్ షా సభను అడ్డుకుంటాం

విశాఖపట్నం, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

2014 లో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు ఏమి నేరవెరాయని బిజెపి విజయోత్సవ సభలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తోంది. నోట్లు రద్దు ద్వారా ఎంత నల్ల ధనం వెలికి? తీసారో చెప్పలేకపోయారు అని, కోవిడ్ సమయంలో లక్షల మంది ప్రాణాలు పోవడానికి ప్రధాని ప్రభుత్వం కారణం కాదా అని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. నరేంద్ర మోడీ అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత సాధించారని అన్నారు. ప్రజలను ఇంత మోసం చేసిన బిజెపి ప్రభుత్వం ఏ విధంగా తొమ్మిదేళ్ళ పాలన పై విజయోత్సవ సభలు నిర్వహించు కుంటుందని నిలదీశారు. రేపు విశాఖ లో జరగనున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నాడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల సభను అడ్డుకుంటామని తెలిపారు. బిజెపి నీ భారత దేశం నుండి తరిమి కొట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, అదేవిధంగా రాష్ట్రంలోని టిడిపి, వైసీపీ, జనసేన పార్టీలను ఓడించడం జరుగుతుందని తెలియజేశారు. విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడారు.

## నిర్మాత బెల్లంకొండ సురేష్ కారులో దొంగతనం

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

సినీ నిర్మాత బెల్లంకొండ సురేష్ కారులో చోరీ జరిగింది. ఆగంతకుడు కారు అద్ద పగులగొట్టి కొంత నగదు, ఖరీదైన మద్యం సీసాలను ఎత్తుకెళ్లాడు.. జూబ్లీహిల్స్ పోలీసుల వివరాల ప్రకారం... జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీలోని బెల్లంకొండ సురేష్ అలియాస్ సురేంద్ర చౌదరికి సాయిగణేష్ ప్రొడక్షన్స్ పేరుతో కార్యాలయం ఉంది. గురువారం మధ్యాహ్నం సురేష్కు చెందిన బెంజి కారును కార్యాలయం ముందు నిలిపారు. శుక్రవారం ఉదయం చూడగా కారు ఎడమవైపు వెనుక సీటువద్ద అద్దం పగిలి ఉంది. లోపల ఉంచిన రూ.50వేల నగదు, 11 ఖరీదైన మద్యం సీసాలు కనిపించలేదు. ఒక్కో మద్యం సీసా ఖరీదు దాదాపు రూ.28వేలు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పై రాజశేఖర్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఘటనపై సురేష్ సతీమణి పద్మావతి ఫిర్యాదు చేశారని, ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సంఘాల కార్యాచరణ

విశాఖపట్నం, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

బిజెపి ప్రభుత్వానికి వ్యతిరే కంగా ప్రజా సం ఘాలన్నీ ఏకమవుతు న్నాయి. భారత్ బచావో పేరుతో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సద స్సులు, మహాసభలు నిర్వహిస్తున్నా రు. ఇందులో భాగంగా విశాఖ నగరం లోని పౌర గ్రంథాలయంలో జిల్లా స్థాయి సదస్సు, మహాసభ నిర్వహిం చారు. కార్యక్రమంలో నగరంలో ఉన్న టువంటి ప్రజా సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్ బచావో ఉత్తరాం ధ్ర కన్వీనర్ డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజ లపై విపరీతమైన ధరల భారం మోపడమే కాకుండా అనేక ప్రజా వ్యతిరేక విధానాలు బిజెపి అనుసరిస్తుం దని, ఇవన్నీ వార్డు స్థాయిలో ప్రజలకు తెలియజేసేం దుకు భారత్ బచావో మూమెంట్ కృషి చేస్తుందని తెలిపారు.

## చించినాడ పెరుగు లంకల తవ్వకాలు ఆపాలి

నరసాపురం, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

చించినాడ పెరుగు లంకలో మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఎం సూర్య తేజను రామానాయుడు, సీపీఎం నాయకులు కలసి పెరుగు లంక మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలని కోరారు. అనంతరం ఆయన తో రెండు గంటలు పాటు చర్చలు జరిపారు.మట్టి తవ్వకాలు నిలుపుదల చేసి, పది ఎకరాల భూమిని అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లాఠీచార్జి జరిపిన పోలీసులపై , మట్టి విక్రయించుకున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని సబ్ కలెక్టర్ సూర్య తేజ హామీ ఇచ్చారు.

## బాలయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనారిటీ కార్యదర్శి

కౌతాళం, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళ మండలం ముస్లిం మైనారిటీ కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్ మరియు కుమారుడు ఆఫ్రోజ్ హైదరాబాద్ వెళ్ళివారి బాలయ్య నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన సందర్భంగా అభిమానుల సమక్షంలో బాలయ్య బాబు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. మరియు బాలయ్య బాబుకు శాలువా కప్పి పూలమాలలు వేసి బహుమతిని అందించారు. అభిమానులు ఆనందానికి హద్దులు లేవు వారి అభిమానమే మాకు మనోధైర్యాన్ని కలిగిస్తుందని, వారే సర్వమని అందరికీ మరొకసారి అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. బాలయ్య బాబు కలవడానికి అభిమానులు ముకయ్య, ఇడిగా ముకయ్య మరియు తదితర అభిమానులు వారితో ఫోటో దిగి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీకి చేరికల తంటా

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

సిద్ధాంతాలను పక్కన పెట్టేసి బలోపేతం పేరుతో వాపును పెంచేసుకున్న బీజేపీకి ఇప్పుడు చుక్కలు కనపడుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ తొలి నుంచీ పార్టీనే నమ్ముకుని ఉన్న పాత నాయకులకు.. చేరికల పేరిట వచ్చి చేరిన నేతలకు అస్సలు పొసగడం లేదు. దీంతో తెలంగాణలో బీజేపీ పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్నట్లుగా తయారైంది.బీజేపీ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో పార్టీలోకి చేరికలు ప్రోత్సహించడానికి ఏకంగా చేరికల కమిటీనే ఏర్పాటు చేసి ఆ కమిటీ ఇన్ చార్జిగా బయట నుంచి వచ్చి చేరినఈటలను నియమించారు. అసలు బీజేపీలో చేరిన నాటి నుంచీ ఈటలకు పార్టీలో ఉక్కపోత మొదలైందన్న వార్తలు వెలువడుతూనే ఉన్నాయి. అయినా సర్దుకుంటూ, సరిపెట్టుకుంటూ వచ్చిన ఈటలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో మాత్రం సమన్వయం కుదరడం లేదని అంటున్నారు. ఈ తరుణంలోనే బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున వలసలు అంటూ వార్తలు వస్తున్నాయి. తెరాస నుంచి బహిష్కృతులైనప్పటి నుంచీ కమలం గూటిగా, హస్తం గూటికా అని తేల్చుకోలేక సతమతమౌతూ వస్తున్న పొంగులేటి శ్రీనివాసులరెడ్డి, జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖరారైపోయిందివారలా ఖరారు చేసుకోవడానికి కొద్ది రోజుల ముందు ఈటల వారితో రహస్య భేటీ కావడం.. ఆ భేటీ తరువాత ఈటల స్వయంగా పొంగులేటి, జూపల్లిలు బీజేపీలో చేరే అవకాశం లేదని ప్రకటించడం, అంతటితో ఊరుకోకుండా వారే తనకు బ్రెయిన్ వాష్ చేశారని చెప్పడంతో ఈటల కూడా జంపై పోతారా అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమయ్యాయి. అసలు ఈటల తెరాస నుంచి బయటకు వచ్చేసిన తరువాత.. ఆయనంతట ఆయన రాలేదనుకోండి.. కేసీఆర్ బయటకు పంపారు అది వేరే విషయం. అయితే అప్పట్లో ఆయన కాంగ్రెస్ ను కాదని బీజేపీలో చేరడమే అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వామపక్ష భావజాలం ఉన్న ఈటల రాజేందర్ కాషాయ శిబిరంలో ఇమడగలరా అన్న అనుమానాలు అప్పట్లోనే వ్యక్త మయ్యాయి. సరే ఆయన బీజేపీలో చేరడమే కాదు.. తన రాజీనామాతో ఖాళీ అయిన హుజూరాబాద్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా రంగంలో నిలిచి భారీ మెజారిటీతో గెలిచారు.అయితే ఆ విజయం పూర్తిగా ఈటల వ్యక్తిగత విజయంగా అప్పట్లో పరిశీలకులు అభివర్ణించారు. అయితే ఎలా గెలిచినా ఆ స్థానం బీజేపీ ఖాతాలోనే పడింది అది వేరే సంగతి. ఆ విజయంతో రాష్ట్రంలో ఈటల ఎంత ప్రభావం చూపగలరో బీజేపీ హై కమాండ్ కు బాగా అర్థమైంది. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో ఆయనకు పొసగకపోయినా.. విభేదాలు పలుమార్లు రచ్చకెక్కినా.. ఈటల ప్రాధాన్యత బీజేపీల ఇసుమంతైనా తగ్గలేదు. అయితే అప్పటి నుంచీ కూడా బండి, ఈటల మధ్య సమన్వయం కుదిర్చే విషయంలో బీజేపీ హై క మాండ్ మల్లగుల్లాలు పడుతూనే ఉంది.బండి సంజయ్ ను మార్చాల్సిందేనని బయట నుంచి వచ్చి పార్టీలో చేరిన నేతలు గట్టిగా పట్టుబడుతుండటంతో బీజేపీ అగ్రనాయత్వం దిక్కు తోచని స్థితిలో ఉంది. ఎవరిపైనైనా చర్య తీసుకుంటే.. కర్నాటక ఎన్నికల ముందు రాలినట్లు తెలంగాణ కమలంలో కూడా చాలా రేకలు రాలిపోతాయన్న భయం వారిని పట్టి పీడిస్తోంది. అందుకే మరోసారి ఈటల రాజేందర్ ను ఢిల్లీకి పిలిపించుకుంది. మరి ఈ సారి ఈటలను ఎలా సముదాయిస్తారో చూడాల్సి ఉంది. మొత్తం మీద గెలుపు ధీమా బీజేపీలో సన్నగిల్లిందనడానికి ఇటీవలి పరిణామాలు తార్కానంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# 3 వందలకు చేరిన చికెన్...

నిజామాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

మొన్నటి వరకూ ఏపీలో చికెన్ ధరలు కొండెక్కితే... ఇప్పుడు తెలంగాణలో అమాంతం పెరిగిపోయాయి. నెల వ్యవధిలో రెట్టింపు ధరలు పలుకుతున్నాయి. దాదాపు కిలో చికెన్ ధర 300 రూపాయలు దాటింది. తెలుగు రాష్ట్రాల్లో మాంస ప్రియులకు చికెన్ ధరలు షాకిస్తున్నాయి. మొన్నటి వరకూ ఏపీలో చికెన్ ధరలు అమాంతం పెరగగా.... ఇప్పుడు తెలంగాణలో మాంస ధరలు పెరిగిపోయాయి. కేవలం నెల రోజుల వ్యవధిలోనే చికెన్ ధరలు రెట్టింపు అయ్యాయి. ఏప్రిల్ 1న కేజీ చికెన్ ధర సుమారు రూ.150 ఉంటే?. ప్రస్తుతం రూ.300కు చేరింది. మార్కెట్‌లో స్కిన్‌తో కూడిన చికెన్ ధర కిలో రూ.260 ఉండగా.. స్కిన్ లెస్ చికెన్ ధర రూ. 302కి చేరింది. ఏప్రిల్ 1న రూ.84 ఉన్న ఫామ్ చికెన్ ధర ప్రస్తుతం రూ.150 వరకు చేరింది.వాతావరణంలో మార్పుల కారణంగా కోడిపిల్లలు చనిపోతాయని, చికెన్ ధరలు పెరగడానికి ఇదొక కారణమని వ్యాపారులు చెబుతున్నారు. కోళ్ల దాణా, రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయని, ఇవి కూడా ధరలు పెరగడానికి కారణమని అంటున్నారు. ఏటా సమ్మర్ లో చికెన్, మటన్ ధరలు పెరుగుతాయి. ప్రస్తుతం ఇదే కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. చికెన్ ధరలు భారీగా పెరగడంతో మాంస ప్రియులు నిరాశతో ఉన్నారు. రేట్లు పెరగడంతో సామాన్యులు కోడి మాంసం కొనుగోలు పరిమాణాన్ని తగ్గిస్తున్నారు.ఏపీలో చికెన్ ధరలు సుమారు రూ.280 నుంచి రూ.300కు చేరింది. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు కోళ్ల పెంపకంపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో మార్కెట్లో చికెన్ ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ ధరలు పెరగడంతో సామాన్యుడిపై భారం పడుతోంది. మార్కెట్లో ఒక్కసారిగా కోడి మాంసం ధరలు పెరిగిపోయాయి. చికెన్ ప్రియులు ఈ ధరలు చూసి షాక్ అవుతున్నారు. చికెన్ ముక్క తినాలన్నా జేబుకు చిల్లు తప్పడంలేదంటున్నారు. సహజంగా వేసవిలో కోడి మాంసం రేట్లు అధికంగా ఉంటాయి. వేసవిలో కోడి మాంసం ఉత్పత్తి తక్కువగా ఉండడంతో ధరలపై ప్రభావం చూపుతోందని వ్యాపారులు తెలిపారు. అయితే నైరుతి ఎంట్రీ ఇవ్వటంతో? ధరలు తగ్గే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఇక తెలంగాణలో మటన్ ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయి. హైదరాబాద్ తో సహా పలు జిల్లా కేంద్రాల్లో మటన్ ధరలు మండిపోతున్నాయి. కొందరు వ్యాపారులు కిలో మటన్ రూ.1000 చొప్పున విక్రయిస్తున్నారు. ఫలితంగా మటన్ దుకాణాలు వెలవెలబోతున్నాయి. మాంస ప్రియులు మటన్ కన్నా చికెన్ కొనుగోలుకే మొగ్గుచూపిస్తున్నారు. మటన్ ధరలపై నియంత్రణ లేకపోవడంతో అధిక ధరలకు విక్రయిస్తున్నారని కొనుగోలుదారులు అంటున్నారు. చికెన్ , మటన్ ధరలు అమాంతం పెరిగిపోవడంతో నాన్ వెజ్ ప్రియులు నిరాశ చెందుతున్నారు.

# విద్యుత్ కోతలతో ప్రజల వెతలు

పెద్దాపురం, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు ఎండల వేడితో... ఇటూ విద్యుత్ కోతలతో ప్రజానీకం ఇక్కట్లు పడే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి నిమ్మకాయల రాజప్ప అన్నారు. జగన్ సర్కార్ నాలుగేళ్లలో ఏడూసార్లు విద్యుత్ చార్జీలు పెంచి 15 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారు. విద్యుత్ చార్జీలు ఏడుసార్లు పెంచినా... విద్యుత్ సక్రమంగా సరఫరా చెయ్యలేని పరిస్థితి జగన్ సర్కార్ది. చంద్రబాబు హయంలో 24 గంటలు విద్యుత్ సరఫరా చెయ్యడమే కాకుండా కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేయొచ్చని నిరూపించారని రాజప్ప అన్నారు.

# సోమవారం యథావిధిగా 'స్పందన'

ఏలూరు, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని గోదావరి సమావేశ మందిరంలో జూన్ 12వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 'స్పందన' కార్యక్రమం యథావిధిగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రియాంక సమక్షంలో చేరికలు

ఖమ్మం, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని హస్తం పార్టీ ఇచ్చినా.. కొట్లాడి తెచ్చింది మాత్రం నేనేనంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ బహిరంగంగానే ప్రకటించారు. అలా ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన క్రెడిట్ కొట్టేసి.. వరుస ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలో కొనసాగుతున్నారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కూడా ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే తెలంగాణలో కేసీఆర్ రాజకీయానికి సంపూర్ణంగా చెక్ పెట్టేందుకు ఢిల్లీ నుంచి తెలంగాణ గల్లీలోని హస్తం పార్టీ నేతల వరకు అంతా ప్రణాళికబద్ధంగా పావులు కదుపుతున్నారు. ఆ క్రమంలో ఈ నెల 25వ తేదీన ఖమ్మం నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది. అదీకాక ఇదే ఉమ్మడి జిల్లాలోని మధిర శాసనసభ్యుడు మల్లు భట్టి విక్రమార్క.. పీపుల్స్ మార్చ్ పేరుతో చేపట్టిన పాదయాత్ర ముగియనుంది. ఈ సందర్భంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీలు వస్తారని అంటున్నారు. రాహుల్ వచ్చినా రాకున్నా ప్రియాంకా గాంధీ మాత్రం పక్కాగా ఈ సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా చెబుతున్నాయి. ఎందుకంటే.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అక్కడి ఓటర్లు స్పష్టమైన మెజార్టీ కట్టబెట్టారు. అదే విధంగా ఈ ఏడాది చివరిలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ప్రియాంకా గాంధీ సుడిగాలి పర్యటనలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అందులోభాగంగా మధ్యప్రదేశ్‌లోని జబల్ పూర్‌లో ఈ నెల 12వ తేదీన ఆమె ప్రచార ఘట్టానికి శ్రీకారం చుట్టున్నారని... ఆ క్రమంలో ఖమ్మం వేదికగా జరిగే సభలో పాల్గొంటారని సమాచారం. మరోవైపు ఇదే వేదికపైన .. అదే జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొల్హాపూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు హస్తం గూటికి చేరనున్నారని తెలుస్తోంది. ఇంకోవైపు జూన్ 11 లేదా 12వ తేదీన ఢిల్లీలోని హస్తం పార్టీ అధిష్టానంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు భేటీ అయి.. రాష్ట్రంలో పార్టీ విజయం కోసం అమలు చేయాల్సిన అంశాలు.. అలాగే ప్రజల్లోకి ఏ ఏ అంశాలు బలంగా తీసుకు వెళ్లాలి తదితర అంశాలతోపాటు పలు కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు తెలంగాణలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అలాగే ప్రియాంక గాంధీ సైతం.. తెలంగాణలో పాదయాత్ర నిర్వహించే అవకాశం ఉందనే చర్చ సైతం జరుగుతోంది.ఇక తెలంగాణలో పీసీసీ పగ్గాలు రేవంత్ రెడ్డి చేపట్టిన తర్వాత.. పార్టీ ప్రజల్లోకి బలంగా వెళుతుందని.. అందుకు ఆయన చేపడుతోన్న సభలు, బహిరంగసభకు భారీగా ప్రజలు పోటెత్తుతోన్న సంగతి తెలిసిందే. అయితే రానున్న తెలంగాణ ఎన్నికలు మాత్రం చాలా రసవత్తరంగా మారనున్నాయనేది సుస్పష్టమని తెలంగాణలోని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ అయితే ఇప్పటికే ఊపందుకొంది. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో కూడా వరుసగా గెలిచి.. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించాలని కారు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. అయితే కేసీఆర్ పాలనకు చెక్ పెట్టి దక్షిణాదిలో.. అదీ తెలంగాణలో పాగా వేసి... తమ సత్తా చాటుకోవాలని బీజేపీలోని కాషాయం పార్టీ నేతలు... తమ వ్యూహాలకు పదును పెడుతూ.. ఈ రాష్ట్రంలో గెలుపు కోసం తమ వంతు ప్రయత్నాలకు ఇప్పటికే శ్రీకారం చుట్టారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రాలో పార్టీ పరిస్థితి పాతాళంలోకి పడిపోతోందని తెలిసినా.. తెలంగాణలో మాత్రం అధికారం నిలుపుకుంటామని.. హస్తం పార్టీ అధిష్టానం కలలు కన్నది. కానీ ఆ కలలను... నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కల్లలు చేశారు. దీంతో తమ పార్టీ అధిష్టానం కన్న కలను సాకారం చేసేందుకు తమ వంతు ప్రయత్నాన్ని అయితే హస్తం పార్టీ నేతలు శ్రీకారం చుట్టారు. మరోవైపు రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో సైతం సత్తా చాటిన తెలుగుదేశం.. 2019 ఎన్నికల్లో మాత్రం అంతగా సత్తా చాట లేకపోయింది. అయితే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా అవతరించిన తర్వాత.. తెలంగాణలో టీడీపీ సైతం సూపర్ స్పీడ్‌తో సైకిల్ సవారీ చేస్తుంది. ఆ క్రమంలో 2022 డిసెంబర్‌లో తెలంగాణ టీడీపీ ఆధ్వర్యంలో ఖమ్మం వేదికగా నిర్వహించిన శంఖారావ సూపర్ సక్సెస్ అయింది. ఆ తర్వాత అంటే 2023, జనవరిలో కారు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సైతం ఖమ్మంలో భారీ సభ చేపట్టి గ్రాండ్ సక్సెస్ అయ్యారు. అయితే మరికొద్ది రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సైతం ఖమ్మం వేదికగా సభ నిర్వహించి.. సత్తా చాటనుంది. మరి అలాంటి వేళ.. కాషాయం పార్టీ నేతలు సైతం....ఖమ్మం వేదికగా.. సభ నిర్వహించినా నిర్వహించవచ్చుననే అభిప్రాయం సైతం పొలిటికల్ సర్కిల్‌లో ఓ టాక్ అయితే హల్ చల్ చేస్తోంది. అన్ని పార్టీలు ఇలా ఖమ్మం వేదికగా.. బహిరంగ సభలు నిర్వహించినా.. ఓటర్లు మాత్రం ఒకే ఒక్క పార్టీకే మేజార్టీ స్థానాలు కట్టబెతారనేది సుస్పష్టం. అలాంటి వేళ.. అదీ ఏ పార్టీ అంటే మాత్రం.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెలువడే వరకు వేచి చూడాల్సిందేనన్నది సుస్పష్టం.

# గిరిజనులకు అందని రేషన్ బియ్యం

అనకాపల్లి, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

గిరిజనులకు ఇవ్వవలసిన రేషన్ బియ్యంపై స్పందనలో వచ్చిన పిర్యాదుకు స్పందించి తక్షణమే వారికి రేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ డిపో నెంబర్ 24 లో 236 మందికి 3,500 కేజీలు బియ్యాన్ని ఇవ్వాలని. గత రెండు నెలల నుంచి బియ్యం ,236, మందికిఇవ్వని , ఫలితంగా. వివిధ పత్రికలో వచ్చిన వార్తలకు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మార్చి ఏప్రిల్ నెలలో గిరిజనులకు ఇవ్వాల్సిన బియ్యం సేల్స్ మెన్ ఇవ్వకుండా నిర్లక్ష్యానికి నిరసనగా గిరిజన సంఘం పోరాట ఫలితంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో రొచ్చపొనుకు. తాటిపర్తి, జోగంపేట, నేరేడు బంధ. బంగారు బందరు. కడగడ్డ గిరిజనులకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది. గిరిజనులు చాలా ఆనందంతో జిల్లా కలెక్టర్ ,కి మరియు డీఎస్ఓ ,కి ,సివిల్ సప్లై డిటి ,కి ప్రత్యేకంగా చేతులు జోడించి నమస్కరించడం జరిగింది. సిగ్నల్ సమస్యను లేకుండా బియ్యం ఇవ్వాలని అధికారులను కోరారు. వేడుకోవడం జరిగింది.

# గ్రీన్ ఎనర్జీవైపు అడుగేద్దాం

- జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు

విజయనగరం, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

ప్రతీఒక్కరూ పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీవైపు అడుగులు వేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. గో ఎలక్ట్రిక్..... గో గ్రీన్ నినాదంతో జిల్లా పరిషత్ ఆవరణలో నెడ్క్యాప్ ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శన, అవగాహనా కార్యక్రమాన్ని ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, ఆటోలను, కార్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. వాహనాలను స్వయంగా నడిపి చూశారు. ఈ ప్రదర్శన గురించి, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాల్సిన ఆవశ్యకతను, నెడ్క్యాప్ జిల్లా నిర్వాహకులు ఎం.వి.కె.రాజు వివరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరూ తప్పనిసరిగా విద్యుత్ వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ లాంటి సాంప్రదాయ ఇంధనాలవల్ల కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోందని, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా దేశంలో గ్రీన్ ఎనర్జీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే ఇటీవల రాష్ట్రంలో కూడా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచే చర్యలను మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించారని, ఈ అంశంలో కూడా మన రాష్ట్రం ఎంతో ముందుందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే, ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దీనికోసం జిల్లా పరిషత్ ఆవరణలో ఒక ఛార్జింగ్ స్టేషన్ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నెడ్క్యాప్ డైరెక్టర్ పద్మావతి, జెడ్పిటిసి గార తవుడు, జెడ్పి సిఇఓ ఎం.అశోక్కుమార్, డిప్యూటీ సిఇఓ కె.రాజ్కుమార్, జెడ్పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చింతూరు మన్యంలో పులి సంచార జాడలు

అల్లూరి, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

అల్లూరి జిల్లా చింతూరు మండలంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. పెద్దపులి సంచారాన్ని అటవీశాఖ అధికారులు అధికారింగా ధ్రువీకరించారు. సుకుమామిడి గ్రామంలోని పంట పొలాల దగ్గర పులి జాడలు ఉన్నాయి. మోతుగూడెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే రైతుకు చెందిన దున్నపోతుని పులి చంపుకొని తిన్నట్లు ఆనవాళ్ళ ఉండటంతో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. సుకుమామిడి గ్రామ పంట పొలాల్లో పెద్దపులి సంచరించినట్లు అధికారులు గుర్తించారు. చింతూరు డీఎఫ్వో పుష్ప సౌజన్య తన సిబ్బందితో దున్నపోతుని పెద్దపులి చంపి తిన్నట్లు గుర్తించారు. అడవిలో నిఘా కెమెరాలను అమర్చామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 30గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా, ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

జిల్లాలో జూన్ 11న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లను చేసి సజావుగా అభ్యర్థులకు ఇబ్బంది కలుగకుండా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనీవారం మున్సిపల్ సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా జూన్ 11న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 2369 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోని అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో ఫ్యాన్లు తిరిగే విధంగా, సరైన బల్లలు, లైటింగ్ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, రూట్ అధికారులు పరీక్షా మెటీరియల్ ను స్ట్రాంగ్ రూం నుండి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, పరీక్ష అనంతరం కలెక్టరేట్ లోని రిసెప్షన్ సెంటర్ లో టి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్స్, రూం వారీగా హాల్ టికెట్స్ వివరాలను అభ్యర్థులకు కనబడే విధంగా ప్రదర్శించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 8-30 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, 10.15 నిమిషాల తర్వాత అనుమతి ఉండదని, అభ్యర్థుల హాల్ టికెట్లో ఫోటో ముద్రన కాకపోయినా చో , ముద్రణ సరిగా లేకపోయినా అభ్యర్థులు గెజిటెడ్ అధికారి అట్టేస్టేడ్ చేయించి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్ లు చూపించి పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విధంగా చూడాలని, పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదనీ తెలిపారు.అభ్యర్థులు హాల్ టికెట్ లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకుని కేంద్రానికి హాజరు కావాల్సిందిగా తెలుపనైనది.పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసీ, టి.ఎస్.పి.ఎస్.సి. నియమ, నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఆర్.డి.ఓ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ అధికారులు, కలెక్టరేట్ ఏవో మహేష్ రెవెన్యూశాఖ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కానిస్టేబుల్ వినోద్ ఉరివేసుకొని ఆత్మహత్య

రంగారెడ్డి, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం గడ్డం మల్లయ్య గూడా కు చెందిన కానిస్టేబుల్ వినోద్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. సమస్య పరిష్కారం కాకపోవడంతో తన స్వ గ్రామం లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు.

# సర్వే ఆధారంగానే గులాబీ టిక్కెట్లు

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ బంధువులకు టిక్కెట్ కోసం ఒత్తిడి చేయవద్దని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకత్వం పార్టీ ఎమ్మెల్యేలను కోరింది. మెరిట్, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని నాయకత్వం స్పష్టం చేసింది. కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ వయస్సు, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా తమను రిలీవ్ చేయాలని, వారి స్థానంలో తమ బంధువులను పరిగణనలోకి తీసుకోవాలని పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావును అభ్యర్థించారు. పార్టీ అధిష్టానం తమకు టిక్కెట్లు నిరాకరించిన నేపథ్యంలో మరికొంత మంది తమ బంధువులకే టిక్కెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమకు, తమ బంధువులకు టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. బాన్సువాడ ఎమ్మెల్యే, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో పాటు ఎమ్మెల్సీ, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తమ బంధువులకే టికెట్లు కోరుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కానీ వారి సిఫార్సులు లేదా అభ్యర్థనల ఆధారంగా వారి స్థానంలో లేదా ఇతర నియోజకవర్గాల్లో వారికి టిక్కెట్లు ఇవ్వడానికి విముఖంగా ఉన్నట్లు పార్టీ నాయకత్వం స్పష్టం చేసినట్లు సమాచారం. పోచారం శ్రీనివాస్‌రెడ్డి వయస్సు, ఆరోగ్యం వంటి కారణాలతో ఆయన స్థానంలో బాన్సువాడ నుంచి ఇద్దరు కుమారుల్లో ఒకరికి టిక్కెట్ ఇవ్వాలని కోరగా, సీఎం నిరాకరించారని, అంతర్గత సర్వేలు తనకు అనుకూలంగా ఉన్నాయని మళ్లీ పోటీకి సిద్ధం కావాలని కోరారు. ఇక తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఒక సెగ్మెంట్ నుంచి తన కుమారుడు టి.సాయి కిరణ్ యాదవ్‌కు టికెట్ ఇవ్వాలని కోరినట్లు సమాచారం. సాయి కిరణ్ 2019లో టీఆర్ఎస్ టిక్కెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. సర్వే రిపోర్టుల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, సిఫార్సులు, అభ్యర్థనల ఆధారంగా కాదని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్లు సమాచారం. సుఖేందర్ రెడ్డి తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డికి నల్గొండ లేదా మునుగోడు అసెంబ్లీ స్థానం నుండి టిక్కెట్టు కోరుతున్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న తనయుడు జోగు ప్రేమేందర్‌కు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు డి.ప్రశాంత్‌రెడ్డికి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మత్ షిండే తనయుడు హరీష్ షిండేకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. అయితే ఈ బంధుప్రీతికి బీఆర్ఎస్ నో అంటోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

**తెరపైకి రిటర్న్ గిఫ్ట్..**

2018 తెలంగాణ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ వాడిన 'రిటర్న్ గిఫ్ట్' పదం చాలా పాపులర్ అయింది. మరి కొన్ని నెలల్లో మళ్ళీ తెలంగాణలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరో సారి రిటర్న్ గిఫ్ట్ కాన్సెప్ట్ తెరపైకి వచ్చింది. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తెలంగాణ రాజకీయాల్లో రాజకీయాల్లో వేలు పెడితే కేసీఆర్ మళ్లీ ఆయనకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని భారత రాష్ట్ర సమితి నాయకులు పేర్కొంటున్నారు. 2018 తెలంగాణ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కేసీఆర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో చంద్రబాబు తెలంగాణలో తెలుగుదేశానికి పట్టున్న ప్రాంతాల్లో ప్రచారం కూడా నిర్వహించారు. దానిపై తెలుగుదేశం అనుకూల మీడియాలో భారీ ఎత్తున కవరేజ్ కూడా వచ్చింది. ఈ వ్యవహారాలన్నీ కేసీఆర్ కి ఆగ్రహం తెప్పించాయి అందుకే ఎన్నికల అనంతరం జరిగిన విజయోత్సవ వేడుకల్లో కేసీఆర్ చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని ప్రకటించారు. దానికి తగ్గట్లుగానే 2019లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కేసీఆర్ సహకరించారు. ఇటీవల చంద్రబాబు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కలిసి తెలంగాణ ఎన్నికల్లో తాను భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇస్తామని, ఆంధ్రప్రదేశ్ లో కూడా కలిసి పోటీ చేద్దామని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రతిపాదనకు భాజపా అంగీకరిస్తే తెలుగుదేశం, భాజపా మధ్య పొత్తు పొడుస్తుంది. ఇదే నిజమైతే కేసీయార్ మళ్ళీ హర్ట్ అవుతారు. చంద్రబాబుని ఆంధ్రప్రదేశ్ లో మరోసారి ఓడించి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. ఒకవేళ భాజపా తెలంగాణాలో గెలిచినట్లైతే చంద్రబాబు కేసీఆర్ కి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చినట్లవుతుంది. మరి ఎవరు ఎవరికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచి చూడాల్సిందే !

# అంకితభావంతో విధులను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- భూపాల్ పల్లి వైద్య కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలి
- మారుమూల ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తోడ్పాటు అందించాలి
- చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తీసుకుని రావాలి
- నూతనంగా కేటాయించిన వైద్య ప్రొఫెసర్లతో చర్చించిన జిల్లా కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

జిల్లాకు కేటాయించిన వైద్య ప్రొఫెసర్లు అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కొరారు. భూపాల్ పల్లి జిల్లాలోని వైద్య కళాశాలకు కేటాయించిన అసిస్టెంట్ అసోసియేషన్ ప్రొఫెసర్లు కలెక్టర్ శనీవారం కలిసి చర్చించారు. నూతనంగా ఎంపికైన వైద్యులను పరిచయం చేసుకున్న కలెక్టర్ వారి అనుభవం, విద్యార్హత, స్పెషలైజెషన్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా రిమోట్ ఏరియా, బోర్డర్ జిల్లాగా ఉన్నదని ఇక్కడ వసతులు చాలా తక్కువగా ఉంటాయని అయిన మీకు నూతనంగా నిర్మించిన సింగరేణి క్వార్టర్ లో మంచి వసతి ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన విద్యార్థులకు మంచి నాణ్యమైన వైద్య విద్యను అందించాలని, మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని సాధ్యమైన వరకు పరిష్కారం చేస్తామని తెలిపారు.భూపాల్ పల్లి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, విద్యార్థులకు మంచి విద్య అందించాలని, మారు మూల ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, మన భూపాలపల్లి వైద్య కళాశాల మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.రాజు దేవుడే, డా.నాగార్జున రెడ్డి, డా.తిరుపతి, ఇతర వైద్యులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ సేవలు అభినందనీయం

కాకినాడ, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

సంకల్ప శుద్ధితో చేసే సేవా కార్యక్రమాలు ఎంతో విలువైనవని ఆ దిశగా కోరమండల్ మహిళా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని న్యాయవాది శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రమణయ్య పేట ఏపీఐఐసి కాలనీలో కోరమాండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ లక్ష్మి మాట్లాడుతూ త్యాగగుణం అన్ని గుణాలలోనూ ఉత్తమమైందని అన్నారు.

# అవినాష్ రెడ్డికి పదవీ గండం...?

కడప, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

కడప ఎంపీ అవినాష్ కు కపడ చేజారిపోయిందా? ఆయనకు వైసీపీ టికెట్ దక్కే అవకాశం లేదా? ఒక వేకడప ఎంపీ అవినాష్ రెడ్డిని వైసీపీ దూరం పెట్టేస్తుందా? అంటే వైసీపీ వర్గాలు ఔననే అంటున్నాయి. అలా పెట్టకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కడప లోక్ సభ నుంచి అవినాష్ కే పార్టీ టికెట్ ఇస్తే.. ఆయన గెలుపు అనుమానమేనని, అనుమానమేమిటి.. ఆయన ఓటమి తథ్యమని అంటున్నాయి. ఇందుకు వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ ప్రమేయాన్ని కడప వాసులు గట్టిగా నమ్ముతుండటమే కారణమని చెబుతున్నాయి. అవినాష్ తల్లి అనారోగ్యం పేరుతో కర్నూలు ఆస్పత్రి వద్ద చేసిన హంగామా తరువాత జిల్లా వ్యాప్తంగా అవినాష్ రెడ్డి ప్రతిష్ట దిగజారిందనీ, వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు కడప ఎంపీ టికెట్ విషయమే కారణమని జనం గట్టిగా నమ్ముతున్నారని చెబుతున్నారు. ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం ఏమిటంటే.. అవినాష్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి జగన్ తో ఉన్న బంధుత్వం. బాబాయ్ వివేకానందరెడ్డితో జగన్ కు ఉన్న విభేదాలు. జగన్ తండ్రి వైఎస్ బతికి ఉన్న సమయంలోనే జగన్ కు కడప ఎంపీ టికెట్ కోసం పంచాయతీ జరిగింది. ఆ సందర్భంగా జగన్ వివేకాతో దురుసుగా ప్రవర్తించిన విషయం అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ వరకూ వెళ్లింది. అదలా ఉంచితే.. వైఎస్ వివేకా మరణం తరువాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీ వైసీపీని ఏర్పాటు చేసుకున్నారు. బంధుత్వం కారణంగా వివేకాను సొంత పార్టీలోకి చేర్చుకున్నప్పటికీ జగన్ ఆయనను దూరంగా ఉంచుతూనే వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పరోక్షంగా ఆయన ఓటమికి కారణమయ్యారన్న ఆరోపణలూ ఉన్నాయి. అప్పట్లో వివేకా ఎమ్మెల్సీగా పరాజయం కావడం వెనుక అవినాష్ కీలకంగా వ్యవహరించారని చెబుతారు. అవన్నీ పక్కన పెడితే..కడప ఎంపీ సీటు విషయంలో వివేకా గట్టిగా పట్టుబట్టారనీ, అయితే షర్మిల లేదా తాను పోటీ చేయాలి తప్ప అవినాష్ కు వైసీపీ టికెట్ ఇస్తే సహించేది లేదని కరాఖండీగా చెప్పడంతోనే ఆయన ఎలిమినేషన్ కు కుట్ర జరిగిందని చెబుతారు. జగన్ సోదరి షర్మిల అయితే బాబాయ్ వివేకానందరెడ్డి కడప ఎంపీ సీటు విషయంలో గట్టిగా నిలబడ్డారని బహిరంగంగానే చెప్పారు. ఇక సీబీఐ కూడా వివేకా హత్యకు రాజకీయకారణాలున్నాయని విస్పష్టంగా పేర్కొంది. కడప వాసులు కూడా వివేకా హత్య విషయంలో అవినాష్ ప్రమేయం ఉందనే విశ్వసిస్తున్నారు. అందుకే అవినాష్ 2024 ఎన్నికలలో అవినాష్ పోటీ చేస్తే ఓడించడం తథ్యం అని చెబుతున్నారు. వైఎస్ కుమారుడిగా జగన్ కు కపడపై ఎంత పట్టు ఉన్నప్పటికీ... వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ కఃను కాపాడేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలను మాత్రం కడపవాసులు తప్పుపడుతున్నారు. దీంతో జగన్ కు అవినాష్ ను కడప నుంచి దూరం పెట్టడం తప్ప మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడింది. అయితే అవినాష్ ను కాకుండా మరెవరిని నిలబెట్టాలన్న విషయానికి వస్తే.. అక్కడా జగన్ కు తాను దూరం పెట్టిన తల్లిని మళ్లీ తీసుకువచ్చి నిలబెడితే తప్ప ఆ సీటును కాపాడుకోలేని పరిస్థితి ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సరే జగన్ వెళ్లి తల్లిని కడప నుంచి వైసీపీ అభ్యర్థిగా నిలబడమని అర్థిస్థారా? అలా అర్థించినా, గౌరవాధ్యక్షురాలి పదవి నుంచి 'సగౌరవంగా' సాగనంపిన కొడుకు అభ్యర్థనను ఆమె ఔదాలుస్తారా అన్నవి ప్రశ్నలే? మొత్తం మీద అక్కడ నిలబడేది ఎవరన్నది పక్కన పెడితే ఆ సీటు అవినాష్ చేయి జారిందని మాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చు.

## సారపాకలో దారుణ హత్య

భద్రాద్రి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని -మసీదు రోడ్ లో తన నివాసం లో ఉంటున్నఎస్ డి జాఫర్ (రఫీ)(38)ని అతని ఇంట్లోనే దారుణంగా హత్య చేసారు. మృతుడు ఐటీసీ కర్మాగారంలో క్యాజువల్ ఉద్యోగం చేస్తున్నాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సూర్యాపేటకు పర్యాటక శోభ

- షికారు బోటును ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి
- అంతర్జాతీయ పర్యాటక కేంద్రానికి అడుగులు

సూర్యాపేట, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

సూర్యాపేటకు పర్యాటక శోభ సంతరించుకుంది. మినీ ట్యాన్క్ బండ్ గా రూపాంతరం చెందిన సద్దుల చెరువులో.. షికారు బోటును రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందడానికి తొలి అడుగు పడ్డట్లయింది. శుభకార్యాలు జరుపు కునేందుకు వీలుగా త్వరలో మినీ కృయిజ్ షిప్, ఫైబర్ జెట్ లను ఏర్పాటు చేసునున్నట్లు మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు.

## 2026 ఎన్నికలే లక్ష్యంగా విజయ్

చెన్నై, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

తమిళనాట హీరో విజయ్ పాపులారిటీ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దక్షిణాది హీరోలలో విజయ్ ఒకరు. తాజాగా ఆయన రాజకీయ అరంగెట్రం గురించిన వార్తలు వినిపిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎలక్షన్ల లక్ష్యంగా ఆయన సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు విజయ్ రాజకీయ రంగలోకి అడుగుపెట్టబోతున్నట్లు నెట్టింట వార్తలు జోరందుకున్నాయి. పైగా ఈ మధ్యకాలంలో విజయ్ తమిళనాడులో పలు చోట్ల సంక్షేమ కార్యక్రమాల్లోనూ చురుగ్గాపాల్గొంటున్నారు. ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా నటుడు విజయ్ అందరికీ కేంద్రం ఆహారాన్ని అందించాలని నినాదాలు చేశారు. అంతేకాకుండా తమిళనాడులోని పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు పలువురు రాజకీయ నేతల బర్త్ డే వేడుకలకు వరుసగా హాజరవుతున్నారు.ఇక తాజాగా 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గం నుంచి పదో తరగతి, ఇంగర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జూన్ 17న ఘనంగా సత్కరించనున్నారు. చెన్నై నీలగిరిలోని ఆర్కే కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమ నిర్వహణకు పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానంతోపాటు, నగదు ప్రోత్సహకం కూడా అందించనున్నట్లు ఇప్పటికే విజయ్ పీపుల్స్ మూవ్‌మెంట్ ప్రకటించింది కూడా. గత కొంతకాలంగా విజయ్ కార్యచరణ చూస్తుంటే ఆయన రాజకీయాలను కేంద్రీకృతం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో విజయ్ త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే నియోజకవర్గం అనే పదం ప్రస్తావనకు వచ్చిందని పలువురు అభిమానులు భావిస్తున్నారు. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన నియోజకవర్గాలపై దృష్టి సారిస్తున్నారా? అనే సందేహం కూడా లేకపోలేదు.మరోవైపు విజయ్ పీపుల్స్ ఫోరమ్‌లో మత్స్యకారులు, మహిళా, విద్యార్థి, కార్మిక టీంలతో సహా మొత్తం 10 టీంలు ఉన్నాయి. ఈ పది టీంల ద్వారా 2026 ఎన్నికలు లక్ష్యంగా విజయ్ తన కార్యకలాపాలను 234 నియోజక వర్గాలో విస్తరింపజేయనున్నట్లు సమాచారం. ఇక విజయ్ రాజకీయ ప్రవేశం గురించిన వార్తలు రావడం ఇదేం తొలిసారి కాదు. ఇవి ఎంతరకు నిజమో తేలాలంటే దళపతి మౌనం వీడాల్సిందే. ఏదిఏమైనా సినీ గ్లామర్ రాజకీయాల్లో అందలం ఎక్కించడం మన దేశ రాజకీయాల్లో కొత్తేం కాదు.

# బిగ్‌ప్లాన్‌లో బీజేపీ, కాంగ్రెస్

2024 ఎన్నికలకు బీజేపీ బిగ్ ప్లాన్ సిద్ధం చేసుకుంటోంది. అటు కాంగ్రెస్ విపక్షాలను ఒక్కటి చేసే పనిలో బిజీగా ఉంది. అయితే...బీజేపీ ప్లాన్ కాస్త భారీగా ఉన్నట్టుగానే తెలుస్తోంది. దేశంలోనే అత్యధిక ఎంపీ సీట్‌లు ఉన్న యూపీపై స్పెషల్ ఇంట్రెస్ట్ పెడుతోంది కాషాయ పార్టీ. యూపీలో 80 ఎంపీ స్థానాలున్నాయి. ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకుని అత్యధిక సీట్లు సాధిస్తే బీజేపీకి పట్టు దొరుకుతుంది. అందుకే...ఇక్కడ కుల సమీకరణలపై దృష్టి పెట్టింది. ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవాలని భావిస్తోంది. అందుకు తగ్గ బ్రహ్మాస్త్రం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే ఓబీసీ వర్గానికి చెందిన కీలక నేతలు, ఓటర్లతో ప్రత్యేకంగా చర్చించనుంది. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ వర్గంలో వెనకబడిన వాళ్లకు సంక్షేమ ఫలాలు అందేలా వ్యూహాలు రచించనుంది. వీటితో పాటు ఓబీసీ మోర్చా నేతృత్వంలో "థాంక్యూ మోదీ" కాన్ఫరెన్స్ ఏర్పాటుచేయనుంది. యూపీలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ కాన్ఫరెన్స్ నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తూ...ఓబీసీ ఓటర్లకు దగ్గరవ్వాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు కార్యకర్తలు. ఓబీసీ వర్గానికి చెందిన డాక్టర్లు, సాధువులు, సైంటిస్ట్‌లు, ఆఫీసర్లు, టీచర్లు..ఇలా అందరితోనూ చర్చలు జరిపి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఓబీసీ కాన్ఫరెన్స్‌లో మోదీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించడంతో పాటు ఈ వర్గ ప్రజలకు ఉన్న హక్కులపైనా అవగాహన కల్పించనుంది. నీట్ ఎగ్జామ్‌లో ఓబీసీ విద్యార్థులకు 27% రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇవ్వనుంది. అంతే కాదు. మోదీ కేబినెట్‌లోనూ ఓబీసీ నేతలే ఎక్కువ మంది ఉండేలా జాగ్రత్త పడనుంది. ప్రస్తుత మోదీ కేబినెట్‌లో 35% మంది ఈ వర్గానికి చెందిన వాళ్లే కావడం గమనించాల్సిన విషయం. జూన్ 14 నుంచి 20వ తేదీ వరకూ ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని హైకమాండ్ రెడీ అవుతోంది. కర్ణాటక ఎన్నికల తరవాత బీజేపీ ఆత్మపరిశీలనలో పడింది. అటు ఆర్‌ఎస్‌ఎస్ కూడా బీజేపీకి కీలక సలహాలిచ్చింది. ఫలితంగా..అధిష్ఠానం అప్రమత్తమైం ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలని చూస్తోంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బీజేపీకి కీలక సలహా ఇచ్చింది. "ఆత్మపరిశీలన" చేసుకోండి అని సూచించింది. అంతే కాదు. లోకల్‌గా క్యాడర్ పెంచుకోకుండా ఏ రాష్ట్రంలోనైనా గెలవడం కష్టమేనని తేల్చి చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మా, హిందుత్వ రాజకీయాలు అన్ని చోట్లా పని చేయవని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలవడానికి ఇవి మాత్రమే సరిపోవని వెల్లడించింది. ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరాన్నీ గుర్తు చేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడానికి గల కారణాలనూ ప్రస్తావించింది ఆర్‌ఎస్‌ఎస్ .కర్ణాటకలో బీజేపీ జాతీయ రాజకీయాల గురించి పదేపదే ప్రస్తావించిందని చెప్పిన ఆర్‌ఎస్‌ఎస్..కాంగ్రెస్ పూర్తిగా స్థానిక సమస్యలపై దృష్టి పెట్టిందని వివరించింది. కాంగ్రెస్ ఘన విజయం సాధించడానికి ఇదే కారణమని తెలిపింది. ఇక్కడ కుల రాజకీయాలతో ఓట్లు రాబట్టుకోవాలని చూశారని...కానీ కర్ణాటక ఓటర్లు దాన్ని పెద్దగా పట్టించుకోలేదని స్పష్టం చేసింది సంఘ్. మరో వైపు కాంగ్రెస్ సీనియర్ నేత,స్టార్ క్యాంపెయినర్ ప్రియాంక గాంధీ 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నారు. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. సీనియర్ నేతలంతా సమావేశమయ్యాక...హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సోనియా గాంధీ ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా...ఆమె విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నారట. దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్‌గా ఆమె ప్రచారం చేస్తారట. కేవలం యూపీలో ప్రచారానికి పరిమితం కాకుండా..రాజ్యసభలోనూ ఆమె ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఆమెకు హైకమాండ్ అవకాశం కట్టబెడతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని ఓ రాజ్యసభ ఎంపీ రాజీనామా చేయడం వల్ల ఆ సీటుని భర్తీ చేసేందుకు ప్రియాంక గాంధీకి అవకాశమివ్వనుంది అధిష్ఠానం. ఎన్నికల్లో పోటీ చేస్తే..ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం సాధ్యం కాదని భావిస్తోంది హైకమాండ్. అయితే..కొందరు నేతలు మాత్రం "ప్రియాంక గాంధీ పోటీ చేస్తే బాగుంటుంది" అన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టు సమాచారం. యూపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచీ ఆమె తప్పుకుంటారని మరో సమాచారం. కాంగ్రెస్‌కి గెలిచే అవకాశం ఉన్న రాష్ట్రాల్లో ఆమె భారీ ఎత్తున ప్రచారం చేయనున్నారు. అమెథీ నియోజకవర్గంపై ఏ మాత్రం ఇంట్రెస్ట్ చూపించడం లేదు కాంగ్రెస్. అంతే కాదు. అసలు అక్కడ ఏ అభ్యర్థినీ నిలబెట్టకూడదని నిర్ణయం తీసుకున్నట్టు కూడా తెలుస్తోంది. ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అలా అయితే...మిత్రపక్షాలకూ ఎలాంటి ఇబ్బంది ఉండదని కొందరు సలహా ఇచ్చారట. చాలా రోజులుగా ప్రియాంక గాంధీ తన క్యాంపెయినింగ్ స్టైల్ మార్చేశారు. గతంలో కన్నా చాలా వాడిగా విమర్శలు చేస్తున్నారు. మోదీ సర్కార్‌పై మండి పడుతున్నారు. గతేడాది జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ విజయం వెనక ఉన్నది ప్రియాంక గాంధీయే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కీలక నేతలందరితోనూ కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్ని ఆకట్టుకున్నారు. బీజేపీ నేతలు పదేపదే "పరివార రాజకీయాలు" అని విమర్శిస్తున్నా...అందుకు తగ్గ కౌంటర్ ఇస్తూ వస్తున్నారు ప్రియాంక గాంధీ. ముఖ్యంగా ప్రధాని మోదీని టార్గెట్ చేసుకుని గట్టిగానే బదులు చెబుతున్నారు. ఆమెకు తోడు రాహుల్ గాంధీ కూడా స్వరం మార్చారు. "తగ్గేదే లేదు" అనే స్థాయిలో మోదీ సర్కార్‌పై విరుచుకు పడుతున్నారు.

# త్వరలో మారుతి ఎంగేజ్

ముంబై, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

మారుతి సుజుకి తన అత్యంత ప్రీమియం ఎంపీవీని జూలైలో విడుదల చేయనుంది. మారుతి సుజుకి ఈ ఎంపీవీని వచ్చే నెల 5వ తేదీన విడుదల చేయనుంది. దాని పేరు ఎంగేజ్. ఈ కారు టయోటా ఇన్నోవా హైక్రాస్‌కు మారుతి వెర్షన్. కొత్త ఎంపీవీ డిజైన్‌లో కొన్ని మార్పులను చేయడం ద్వారా ఇది టయోటా ఇన్నోవా హైక్రాస్ కంటే ప్రత్యేకంగా కనబడుతుంది.కొత్త ఎంగేజ్ ఎంపీవీని మారుతి తన నెక్సా షోరూమ ద్వారా విక్రయిస్తుంది. దీనిని హైక్రాస్ నుండి వేరు చేయడానికి కొన్ని ముఖ్యమైన మార్పులను చేయనుంది. ఇది కేవలం మారుతి బ్యాడ్జింగ్ హైక్రాస్ మాత్రమే కాదు. పెద్ద గ్రిల్, కొత్త హెడ్‌ల్యాంప్ ట్రీట్‌మెంట్‌తో పాటు కొత్త బలెనో, గ్రాండ్ విటారా తరహాలో నెక్సా లైటింగ్ సిగ్నేచర్‌ను పొందుతుంది.మారుతి ఎంగేజ్... ఇన్నోవా హైక్రాస్ లాగానే రెండు ఇంజిన్ ఆప్షన్లతో వస్తుంది. ఇందులో ప్రామాణిక పెట్రోల్ ఇంజన్, బలమైన హైబ్రిడ్ వెర్షన్ ఉన్నాయి. దీని ఇంటీరియర్ దాదాపు ఇన్నోవా హైక్రాస్‌ను పోలి ఉంటుందని అంచనా. సీటింగ్ కాన్ఫిగరేషన్‌తో పాటు దాదాపు అన్ని ఫీచర్లు హైక్రాస్‌ను పోలి ఉండవచ్చని భావిస్తున్నారు.మారుతి లాంచ్ చేయనున్న అత్యంత ఖరీదైన కారు ఎంగేజ్ అని తెలుస్తుంది. టాప్ ఎండ్ హైబ్రిడ్ ఇన్నోవా హైక్రాస్‌లో కనిపించే అన్ని సౌకర్యాలు, ఫీచర్లను మారుతి ఎంగేజ్‌లో కూడా అందిస్తారని అంచనా.ఎంపీవీని టయోటా ప్లాంట్‌లోనే ఉత్పత్తి చేస్తారు. ప్రస్తుతం టయోటా ఇన్నోవా హైక్రాస్ హైబ్రిడ్‌కు సంబంధించిన ఆర్డర్లు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. మరి మారుతి సుజుకి కార్ల డెలివరీని ఎలా హ్యాండిల్ చేస్తుందో చూడాలి. దీని కారణంగా ప్రస్తుతం టాప్-ఎండ్ వెర్షన్ అమ్ముడవుతోంది. బుకింగ్ తాత్కాలికంగా నిలిపివేశారు. ఇన్నోవా హైక్రాస్ అనేది ప్రీమియం ఎంపీవీ. ఇది ఎస్‌యూవీ తరహా స్టైలింగ్‌తో వస్తుంది, మారుతి నుండి వచ్చిన కొత్త ఎంపీవీ కూడా హైక్రాస్ మాదిరిగానే ఉంటుందని భావిస్తున్నారు.మారుతి సుజుకి రాబోయే కొద్ది నెలల్లో దేశంలో అనేక హైబ్రిడ్ కార్ మోడళ్లను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ తన మొట్టమొదటి హైబ్రిడ్ కారు గ్రాండ్ విటారాను 2022 సెప్టెంబర్‌లో భారతదేశంలో విడుదల చేసింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.70 లక్షల నుంచి రూ. 19.95 లక్షల మధ్య ఉంది. ఈ కారు 1.5 లీటర్ ఐ15అ పెట్రోల్ మైల్డ్ హైబ్రిడ్, 1.5 లీటర్ అట్కిన్సన్ సైకిల్ పెట్రోల్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఇంజన్‌లను పొందుతుంది. ఇవి వరుసగా 103 బీహెచ్‌పీ, 115 బీహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తాయి. ఈ-సీవీటీ గేర్‌బాక్స్‌తో పెయిర్ అయిన బలమైన హైబ్రిడ్ సెటప్ 27.97 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది.మారుతి సుజుకి తన అత్యంత ప్రజాదరణ పొందిన కార్లు స్విఫ్ట్ హ్యాచ్‌బ్యాక్, డిజైర్ కాంపాక్ట్ సెడాన్ కొత్త తరం మోడల్‌ను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. రెండు కార్లు కొత్త 1.2 లీటర్, 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌ను పొందుతాయి. ఇది టయోటా బలమైన హైబ్రిడ్ టెక్నాలజీతో ఫిట్ అయి ఉంటుంది. వినిపిస్తున్న వార్తల ప్రకారం న్యూ జనరేషన్ మారుతి స్విఫ్ట్ లీటర్‌కు 35 కిలో మీటర్లు, డిజైర్ లీటరుకు 40 కిలో మీటర్లు మైలేజీ అందించనుంది. ఇవి దేశంలోనే అత్యంత ఇంధన సామర్థ్యం కలిగిన కార్లు.

# సీతక్క కు చెక్ పెట్టేందుకు అడుగులు

వరంగల్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణలో ఎన్నికల హీట్ మొదలైంది. అన్ని పార్టీలు నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే కసరత్తు ముమ్మరం చేశాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11 చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఓరుగల్లుపై గులాబీ జెండా ఎగరేయాలన్న పట్టుదలతో ఉంది బీఆర్ఎస్. 11సీట్లూ మళ్లీ గెలుచుకుంటానన్న ధీమాతో ఉందాపార్టీ. ఓరుగల్లులో అధికారపార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న పదకొండు సీట్లు పోగా మిగిలిన ఒకే ఒక్క స్థానం ములుగు నియోజకవర్గం. ఇదే ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి టార్గెట్‌గా మారిందట. ములుగునుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అధికారపార్టీకి కంట్లో నలుసుగా మారారు. అందుకే ఈసారి ఎలాగైనా సీతక్కని ఓడించాలని ఈ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టారట బీఆర్ఎస్ అధినేత.2019లో రెండోసారి అధికారంలోకి వచ్చాక కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కారెక్కించింది బీఆర్ఎస్. సీతక్కని కూడా గులాబీ గూటికి చేర్చి బీఆర్ఎస్ కండువా కప్పేందుకు తెరవెనుక చాలా ప్రయత్నాలు జరిగాయంటారు. కానీ అవేమీ ఫలించలేదు. పార్టీ మారేందుకు సీతక్క ససేమిరా అనడంతో ఆమెని టార్గెట్ చేశారని ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే టికెట్ ఆశిస్తున్న ఆశావహుల వివరాలను స్వయంగా కేసీఆర్ పరిశీలించారని సమాచారం. ప్రొఫెసర్, డాక్టర్, ఇద్దరు ఉపాధ్యాయులు, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్, ఓ మహిళా ఫారెస్ట్ ఆఫీసర్ బయోడేటాలను పరిశీలించారట. అయితే వారెవరూ సీతక్కను ఢీ కొట్టేందుకు సరిపోరని బీఆర్ఎస్ అధినేత భావించినట్లు సమాచారం.సీతక్కని ఓడించడమే లక్ష్యంగా ములుగు నియోజవర్గంలో కేసీఆర్ కొత్త ప్రయోగం చేయబోతున్నారని గులాబీ శ్రేణుల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రి కేటీఆర్ దాన్నే సూచన ప్రాయంగా ప్రకటించారని భావిస్తున్నారు. ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్లు సీతక్క సామాజిక వర్గానికి చెందిన మహిళని, నక్సల్ ఉద్యమంలో సీతక్క కంటే పెద్ద హోదాలో పనిచేసి అమరుడైన మావోయిస్టు నేత కూతురుని బరిలోకి దింపే ప్రయత్నాల్లో ఉందట బీఆర్ఎస్. మాజీ మావోయిస్టు బడే నాగేశ్వరరావు కూతురు బడే నాగజ్యోతిని ములుగు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారట.కేటీఆర్ ములుగు పర్యటనలో పదేపదే నాగజ్యోతి పేరు ప్రస్తావించడం, ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించడం ద్వారా పరోక్షంగా ఆమే అభ్యర్థి అన్న సంకేతాలు ఇచ్చినట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. నాగజ్యోతి ప్రస్తుతం ములుగు జిల్లా తాడ్వాయి జడ్పీటీసీగా ఉన్నారు. జిల్లా పరిషత్ ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారు. మంచి మాటకారి కావడం? ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన నాగజ్యోతి మేడారం ప్రాంతం నుంచి జడ్పీటీసీగా ఉండడంతో ఆమెనే అభ్యర్థిగా నిలబెట్టబోతున్నారానే ప్రచారం జోరందుకుంది.మరి ములుగులో మాస్‌లీడర్‌గా జనంలోకి చొచ్చుకుపోతున్న సీతక్క స్పీడ్‌కి బీఆర్ఎస్ బ్రేక్ వేయగలుగుతుందా.. గులాబీ బాస్ ప్రయోగం ఫలిస్తుందా?ములుగులో గులాబీ జెండా ఎగురుతుందా..బీఆర్ఎస్ సీతక్కని నాగజ్యోతి ఢీ కొట్టగలుగుతుందా అన్న చర్చ ఏజెన్సీలో మొదలైంది

# రూట్ మార్చిన నేతలు...

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కొద్ది రోజులుగా భారతీయ జనతా పార్టీ ప్రస్తావన తీసుకు రావడం లేదు. మూడు జిల్లాల్లో పర్యటించి బహిరంగసభల్లో ప్రసంగించారు. ఆయన కాంగ్రెస్ సంగతి చూద్దామన్నారు కానీ బీజేపీని పల్లెత్తు మాట అనలేదు. దీంతో బీజేపీ నేతలు ఫీలవుతున్నారు. కేసీఆర్ కుట్ర చేస్తున్నారని గొణుక్కుంటున్నారు. కానీ పైకి ఏమీ అనలేని పరిస్థితి. ఎందుకంటే.. బీజేపీని కేసీఆర్ ప్రత్యర్థిగా భావించడం లేదనే అభిప్రాయం ప్రజల్లోకి వెళ్లిపోతోంది. అలా అయితే ప్రత్యామ్నాయంగా గుర్తించి ఎలా ఓట్లు వేస్తారని బీజేపీ నేతల ఆందోళన. అసలు కేసీఆర్ విమర్శించకపోవడానికి కారణం ఏమిటి ? బీజేపీని వ్యూహాత్మకంగా దెబ్బకొడుతున్నారా లేక ఢిల్లీ బీజేపీతో సఖ్యత కోసం ఇలా చేస్తున్నారా ? తెలంగాణలో బీజేపీకి బాగా హైప్ రావడానికి ప్రధాన కారణం కేసీఆర్. ఆయన కాంగ్రెస్ ను అసలు పట్టించుకోవడం మానేసి.. బీజేపీనే టార్గెట్ చేయడం వల్ల.. తెలంగాణలో బీజేపీనే ప్రధాన ప్రత్యర్థి అనే భావన ఎక్కువ ఎక్కువగా పంపించారు. ఉపఎన్నికల్లో.. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో నూ బీజేపీనే టార్గెట్ చేశారు. ఫలితంగా బీజేపీ.. బీఆర్ఎస్ మధ్య పోటీ జరుగుతున్న వాతావరణం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ మూడో పక్షంగా మారిపోయింది. రెండు పార్టీలు హోరాహోరీ తలపడుతూంటే.. కాంగ్రెస్ ను మాత్రం ఎవరూ పట్టించుకోలేదు. అందుకే బీజేపీ ఎదుగుదలలో కేసీఆర్ పాత్ర ఉందని చెబుతూ ఉంటారు. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. నిన్నటిదాకా బీజేపీతో పోటీ అన్నట్లుగా ప్రకటనలు చేసిన కేసీఆర్ , కేటీఆర్ ఇప్పుడు సందర్భం ఏదైనా కాంగ్రెస్ ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారు. బీజేపీపై యుద్ధం ప్రకటించి హఠాత్తుగా ఎందుకు అస్త్ర సన్యాసం చేశారు. బీజేపీని విమర్శించడం లేదు. ఆ పార్టీని పల్లెత్తు మాట అనడం లేదు. మోదీ విధానాలను చీల్చిచెండాడిన కేసీఆర్ ఇప్పుడు మౌనం పాటిస్తున్నారు. ఈ కారణంగానే బీజేపీకి టెన్షన్ ప్రారంభమయింది. కేసీఆర్ పాటిస్తున్న మౌనంతో తమపై అటెన్షన్ తగ్గిపోతోందని ఆందోళన చెందుతున్నారు. లిక్కర్ స్కాంలో కవితను అరెస్ట్ చేయకుండా ఒప్పందం జరిగిపోయిందని విస్తృత ప్రచారం జరుగుతోంది. అదే సమయానికి కవిత విషయంలో ఈడీ, సీబీఐ దూకుడు తగ్గించుకున్నాయి. దీంతో నిజంగానే ఈ రెండు పార్టీల మధ్య ఏదో ఉందన్న అభిప్రాయానికి ప్రజలు వస్తున్నారు. ఎక్కడ తగ్గాలో తెలిసిన నేత కేసీఆర్ అంటూ కవిత ప్రకటించడంతో.. ఏదో జరిగిందని అందరూ క్లారిటీకి వచ్చారు. అయి?త కేసీఆర్ పట్టించుకోకపోవడంతో డీలాపడిపోయింది.. బీజేపీ. ఓ వైపు బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందాలని ప్రచారం..మరో వైపు బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ విమర్శలు చేస్తూండటంతో చేరికలు కూడా లేకుండా పోయింది. కారణం ఏదైనా కేసీఆర్‌కు పోయేదేమీ లేదు. కానీ బీజేపీకి మాత్రం ఇప్పటి వరకూ వచ్చిన హైప్ అంతా కరిగిపోతోంది.

# కాస్త చల్లబడ్డ వాతావరణం

- రుతుపవనాలు రాయలసీమకు ఎప్పుడో తెలుసా?

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

దక్షిణ ఛత్తీస్ గఢ్ పరిసరాల్లోని ఒడిశాలో ఒక ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుండి 1.5 కిమీ ఎత్తు వరకు వ్యాపించి ఉందని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య మరియు పశ్చిమ దిశల నుండి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు , మెరుపులు మరియు ఈదురు గాలులుతో కూడిన వర్షములు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఎల్లుండి ఉరుములు మరియు మెరుపులుతో కూడిన వర్షములు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో వడగాలులు అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.( ఖమ్మం నల్గొండ, సూర్యపేట , కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల్, నిర్మల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు."ఆకాశం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 40 డిగ్రీలు, 28 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు వాయువ్య దిశ నుంచి గాలి వేగం గంటకు 4 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది" అని వెదర్ బులెటిన్ లో పేర్కొ?న్నారు. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 39.7 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 62 శాతంగా నమోదైంది.తేమగాలులు బాగా ఉండటం వలన మధ్యాహ్నం వరకు ఉపసమనం లభించే అవకాశాలు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ భాగాల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పుడు రాయలసీమ జిల్లాలతో పాటుగా కోస్తాంధ్ర జిల్లాల వ్యాప్తంగా ఆకాశం మేఘావృతం అయ్యి ఉంది. అలాగే విశాఖ నగరం పరిసరాల్లో కొన్ని తేలికపాటి వర్షాలు, చల్లటి గాలులు విస్తరిస్తున్నాయి. దీని వలన వైజాగ్ లో నేడు మధ్యాహ్నం వరకు ఆకాశం మేఘావృతం అయ్యి ఉండనుంది. మరోవైపు నగరంలోని పలు భాగాల్లో తేలికపాటి వర్షాలు పడనున్నాయి. రాయలసీమ జిల్లాల్లోని కర్నూలు, అనంతపురం, నంధ్యాల జిల్లాల్లో చల్లటి వాతావరణం, మేఘావృతమైన ఆకాశం ఉంది. ఇది అలాగే మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాల్లో మాత్రం వేడి వాతావరణం కొనసాగుతోంది చిత్తూరు, అన్నమయ్య?, తిరుపతి, కడప?, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో సాయంకాలం, రాత్రి సమయాల్లో అక్కడక్కడ వర్షాలను చూడగలం. అలాగే కోస్తాంధ్ర జిల్లాల్లో కూడ అక్కడక్కడ వర్షాలను చూడగలం. అది కూడ చాలా తక్కువ చోట్లల్లో కురుస్తాయి.రుతుపవనాలు కేరళని తాకి అక్కడే స్థిరంగా ఉన్నాయి. దాని వలన నేడు అకాల వర్షాలు కొనసాగనున్నాయి. అరేబియా సముద్రంలో తీవ్ర తుఫాన్, బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగడం వలన రుతుపవనాలు ఆలస్యంగా ముందుకు కదులుతోంది. నేడు సాయంకాలం నుంచి రాత్రి మధ్యలో రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు, అలాగే కోస్తాంధ్రలోని గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని భాగాల్లో మాత్రమే వర్షాలు కొనసాగనుంది. రుతుపవనాలు నేడు తమిళనాడులోని పలు భాగాలకు విస్తరించనుంది, అలాగే రాయలసీమను జూన్ 17 న తాకనుంది" అని ఏపీ వెదర్ మ్యాన్ అంచనా వేశారు.

# అస్సాం సీఎంతో ఈటెల భేటీ

హైదరాబాద్, జూన్ 10 (తీన్మార్ న్యూస్) :

గత కొంతకాలంలో రాష్ట్ర బీజేపీలో వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హఠాత్తుగా గౌహతి వెళ్ళారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కూడా ఉన్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో ప్రత్యేకంగా భేటీ కావడం కోసమే అసోం టూర్ వెళ్ళినట్లు తెలిసింది. రాష్ట్రానికి సంబంధించిన పార్టీ వ్యవహారాలతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అనుసరించాల్సిన వ్యూహాలు, ఇతర పార్టీల ఎత్తుగడులు తదితరాలపై వీరి మధ్య భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉన్నది. బీజేపీ ఢిల్లీ పెద్దలు కొందరు ఇచ్చిన సూచన మేరకు గౌహతి వెళ్ళి హిమంతతో భేటీ కావాలని ఈటల నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించి ఇకపైన రూపొందించుకోవాల్సిన కార్యాచరణపై హైకమాండ్ నేతలకు చేరవేయడానికి గౌహతి టూర్‌ను వాడుకుంటున్నట్లు తెలిసింది.రాష్ట్ర పార్టీ వ్యవహారాలపై ఇప్పటికే పలుమార్లు ఢిల్లీ వెళ్ళిన ఈటల రాజేందర్ కొద్దిమంది సీనియర్లతో సమావేశమైన సంగతి తెలిసిందే. బీజేపీలో ఇమడలేకపోతున్నారని, నాయకత్వంతో విభేదాలు ఉన్నాయని, అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ యాక్షన్ ప్లాన్‌లో చేయనున్న మార్పులు చేర్పులు తదితరాలపై హైకమాండ్ నేతలకు ఇటీవల ఈటల వివరించినట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం పార్టీ యూనిట్‌లో పొడసూపుతున్న పరిణామాలతో ఇబ్బంది పడుతున్నారని, పరిష్కరించుకునే ప్రయత్నంలో ఢిల్లీ నేతలతో సంప్రదింపులు జరిపినా పెద్దగా ఫలితం లేకపోయిందనే చర్చ రాష్ట్రస్థాయి నేతల్లోనే జగిగింది. పార్టీ స్టేట్ చీఫ్ బండి సంజయ్‌ను మార్చాలంటూ ఢిల్లీ పెద్దలకు ప్రతిపాదించినట్లు వచ్చిన వార్తలపై ఆయనే స్వయంగా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.స్టేట్ పార్టీ చీఫ్‌గా బండి సంజయ్ యధావిధిగా కొనసాగుతారని, తాను రాష్ట్ర అధ్యక్ష పదవిని లేదా మరో బాధ్యతను ఆశించడంలేదని మీడియాకు క్లారిటీ ఇచ్చారు. కానీ పార్టీలో ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను గమనంలోకి తీసుకున్న కొద్దిమంది సీనియర్ నేతలు హిమంత బిశ్వశర్మతో షేర్ చేసుకోవాల్సిందిగా సూచించి దానికి తగిన ఏర్పాట్లు చేయడంతోనే హఠాత్తుగా శుక్రవారం ఉదయం గౌహతికి వెళ్ళారు. . ఈ నెల 15న ఖమ్మం టౌన్‌లో అమిత్ షా భారీ బహిరంగసభ ఉండడంతో అప్పటికల్లా హిమంత ద్వారా రాష్ట్ర పార్టీకి సంబంధించిన సమస్యలు ఆయన దృష్టికి వెళ్తాయన్న ఉద్దేశంతోనే ఈ సడెన్ టూర్ ఫిక్స్ అయినట్లు సమాచారం.




# కుదురుకోక ముందే టీమిండియాకు షాక్

**18 పరుగుల వద్ద గిల్ క్యాచ్ ఔట్**

లండన్, జూన్10(తీన్మార్ న్యూస్) :

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌కు షాక్ తగిలింది. జోరుమీదున్న ఓపెనర్ శుభ్‌మన్ గిల్(18) ఔటయ్యాడు. టీ బ్రేక్‌కు ముందు అతను బోలాండ్ ఓవర్లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్లిప్‌లో కామెరూన్ గ్రీన్ డైవ్ చేస్తూ ఒంటి చేత్తో క్యాచ్ పట్టాడు. దాంతో, బంతి నేలకు తగిలిందా? లేదా? అనేది చూశాక గిల్‌ను అంపైర్లు ఔట్‌గా ప్రకటించారు. రోహిత్ శర్మ(22) క్రీజులో ఉన్నాడు. టీ బ్రేక్ సమయానికి భారత జట్టు స్కోర్.. 41/1. టీమిండియా విజయానికి 403 పరుగులు కావాలి. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ నాలుగో రోజు.. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌ను 270 వద్ద డిక్లేర్ చేసింది. దాంతో, భారత్ ముందు 444 పరగుల లక్ష్యాన్ని నిర్దేశిరచింది. షమీ ఓవర్లో ప్యాట్ కమిన్స్(5)భారీ షాట్‌కు ప్రయత్నించి అక్షర్ పటేల్ చేతికి చిక్కాడు. దాంతో, ఆసీస్ 8వ వికెట్ కోల్పోయింది. ఆ వెంటనే కమిన్స్ ఇన్నింగ్స్ డిక్లేర్ చేస్తున్నట్టు ప్రకటించాడు. అలెక్స్ క్యారీ(66) నాటౌట్‌గా నిలిచాడు. తరవాత భారత జట్టు రెండో ఇన్నింగ్స్ ఆరంభించింది.




# కొత్తబంతితో వికెట్ రాబట్టిన షమీ

లండన్, జూన్10(తీన్మార్ న్యూస్) :

నాలుగో రోజు కొత్త బంతి అందుకున్న షమీ అంతకుముందు ఓవర్లో మిచెల్ స్టార్క్(41)ను ఔట్ చేశాడు. ఏడో వికెట్ 93 పరుగులభాగస్వామ్యానికి తెరదించాడు. ఆ తర్వాత వచ్చిన కమిన్స్ ధాటిగా ఆడే క్రమంలో వికట్ పారేసుకున్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు, షమీ, ఉమేశ్ యాదవ్ రెండేసి వికెట్లు తీశారు. కొత్త బంతి అందుకున్న సీనియర్ పేసర్ షమీ కీలక వికెట్ అందించాడు. మిచెల్ స్టార్క్(41)ను ఔట్ చేసి ఏడో వికెట్ 93 పరుగులభాగస్వామ్యానికి తెరదించాడు. షమీ 140 కిలోమీటర్ల వేగంతో విసిరిన బంతి స్టార్క్ బ్యాట్‌కు తగిలింది. ÷-లిప్‌లో కాచుకున్న కోహ్లీ బంతిని ఒడిసి పట్టుకున్నాడు. దాంతో, 260 వద్ద ఆసీస్ ఏడో వికెట్ కోల్పోయింది. అలెక్స్ క్యారీ(66), ప్యాట్ కమిన్స్(5) క్రీజులో ఉన్నారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా స్కోర్ 269/7. ఆ జట్టు ఆధిక్యం 442కు చేరింది.




# రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన ఆసిస్

**270 పరుగుల వద్ద ఇన్నింగ్‌స డిక్లేర్**

**444 పరుగుల భారీ లక్ష్యం విధింపు**

లండన్, జూన్10(తీన్మార్ న్యూస్) :

మ్యాచ్‌లో భారత్ ముందు ఆస్ట్రేలియా జట్టు 444 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌లో నాలుగో రోజు రెండో సెషన్‌లో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 270 పరుగుల వద్ద 8వ వికెట్ కోల్పోవడంతో డిక్లేర్డ్ చేసింది. భారత్ ముందు ఆస్ట్రేలియా భారీ విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. టీం ఇండియా విజయాన్ని చేరుకోవాలంటే బ్యాటర్లు భారీ స్థాయిలో పరుగులు చేయాల్సి ఉంటుంది. తొలి ఇన్సింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులు చేయగా, తొలి ఇన్సింగ్స్‌లో టీం ఇండియా 296 పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్ 57 బంతుల్లో 41 పరుగులు చేసి షమి బౌలింగ్‌లో కోహ్లీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అలెక్స్ కారీ 66, కమిన్స్ 5 పరుగులు చేశారు. అంతకు ముందు తొలి సెషన్ ప్రారంభంలోనే ఆసీస్‌కు షాక్ తగిలింది. తొలి ఓవర్‌లో 5వ వికెట్ కోల్పోయింది. 46.4 ఓవర్ వద్ద భారత బౌలర్ ఉమేశ్ వేసిన బౌలింగ్‌లో పుజారాకు క్యాచ్ ఇచ్చి లబుషేన్ ఔటయ్యాడు. దీంతో వికెట్లు పడనివ్వకుండా ఆస్ట్రేలియా బ్యాటర్లు నిలకడగా ఆడుతున్న క్రమంలో 62.6 ఓవర్ వద్ద ఆసీస్ 167 పరుగులు చేసి 6వ వికెట్ కోల్పోయింది. కామెరాన్ గ్రీన్ 95 బంతుల్లో 25 పరుగులు చేసి రవీంద్ర జడేజా బౌలింగ్‌లో ఔటయ్యాడు.

# ఒక్కసారి మాత్రమే 400 పరుగుల ఛేదన

**భారీ స్కోర్ ఛేదించడం ఈజీ కాదంటున్న పరిశీలకులు**

లండన్, జూన్10(తీన్మార్ న్యూస్) :

లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జరుగుతున్న వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో భారత్ ముందు ఆస్ట్రేలియా జట్టు 444 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఈ నేపథ్యంలో భారత జట్టు ఇప్పటి వరకు టెస్టు క్రికెట్‌లో ఛేదించిన అత్యధిక లక్ష్యం ఎంత అనే అంశం చర్చకు వచ్చింది. దాంతో పాత రికార్డులను పరిశీలిస్తే భారత్ కేవలం ఒక్కసారి మాత్రమే 400 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఛేదించగలిగింది. భారత్ 1976 ఏప్రిల్‌లో పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 147 ఓవర్లు ఆడి కేవలం నాలుగు వికెట్లు కోల్పోయి 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఇదే టెస్టు క్రికెట్‌లో ఇప్పటివరకు భారత్ ఛేదించిన అత్యధిక లక్ష్యంగా రికార్డుల్లో ఉంది. ఆ తర్వాత 2008 డిసెంబర్‌లో చెన్నైలో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 98.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 387 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించగలిగింది. ఇది భారత్‌కు రెండో అత్యధిక లక్ష్య ఛేదన. ఇక 2021 జనవరిలో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 97 ఓవర్లు ఆడి ఏడు వికెట్లు కోల్పోయి 329 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఇది భారత్ ఛేదించిన మూడో అత్యధిక లక్ష్య ఛేదనగా రికార్డుల్లో ఉంది. అదేవిధంగా ఆస్ట్రేలియా జట్టు మీద భారత్ ఛేదించిన అత్యధిక లక్ష్యసాధనగా కూడా ఇదే ఉంది. ఇప్పుడు అదే ఆస్ట్రేలియా మీద 444 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు భారత్ రంగంలోకి దిగింది. ఇదిలావుంటే ఓవల్ క్రికెట్ స్టేడియంలో ఇప్పటివరకు 263 పరుగులే అత్యధిక లక్ష్య ఛేదనగా ఉంది. 1902లో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ ఆ లక్ష్యాన్ని ఛేదించింది. ఆ తర్వాత వెస్టిండీస్ ఛేదించిన 253 పరుగులు రెండో అత్యధిక లక్ష్య ఛేదనగా ఉన్నది. ఆ గ్రౌండ్‌లో మూడో అత్యధిక లక్ష్య ఛేదన 242 పరుగులు. అంటే మ్యాచ్‌లో భారత్ విజయం సాధించాలంటే ఈ గ్రౌండ్‌లో అత్యధిక లక్ష్య ఛేదన కంటే దాదాపు 200 పరుగులు ఎక్కువగా చేయాల్సి ఉంది.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM